జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 సంచిక :225 పేజీలు 8 వెల : 5 మంగళవారం 29 ఏప్రిల్ 2025

జాతీయ దినపత్రిక
ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
వాస్తవాల్నే వార్తలుగా వ్రాసే సత్తా ఉన్న దినపత్రిక




వార్షికోత్సవ
ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

9వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా!.. ఉదయం దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

వాస్తవాలే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనులు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉదయం దినపత్రిక ఎడిటర్

తారీఫ్

| | |
|---|---|
| | బ్లాక్ & వైట్ పేజి |
| బ్యాక్ కవర్ పేజి మల్టీకలర్ : 50,000/- | బ్యాక్ పేజి : 20,000/- |
| ఇన్నర్ మల్టీకలర్ పేజి : 20,000/- | ఇన్నర్ పేజి : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజి : 70,000/- | ఫ్రంట్ పేజి : 30,000/- |


ప్రకటనదారులకు విజ్ఞప్తి...

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉదయం తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.

## పద్మభూషణ్ అందుకున్న బాలకృష్ణ


రాష్ట్రపతి ముర్ము చేతుల మీదుగా స్వీకరణ

న్యూఢిల్లీ: ప్రముఖ సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పద్మ భూషణ్ అవార్డు అందుకున్నారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆయనకు పురస్కారం అందజేశారు. రాష్ట్రపతి భవన్‌లో పద్మ అవార్డుల వేడుక జరిగింది. గణతంత్ర దినోత్సవం వేళ కేంద్ర ప్రభుత్వం పద్మ పురస్కారాలు ప్రకటించిన సంగతి తెలిసిందే. 2025 సంవత్సరానికి గాను పద్మ పురస్కారాలను కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. సోమవారం పద్మ పురస్కారాల ప్రదానోత్సవం ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో అట్టహాసంగా జరిగింది. భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము చేతుల మీదుగా పలు రంగాల్లో విశేష కృషిని అందించిన కళాకారులు అవార్డులను అందుకున్నారు. ఈ సందర్భంగా తెలుగు సినీ పరిశ్రమ నుండి హీరో నందమూరి బాలకృష్ణకి కేంద్రం పద్మ భూషణ్ అవార్డును అందుకున్నారు. తెలుగుదనం ఉట్టిపడేలా పంచె కట్టులో బాలకృష్ణ'పద్మ' అవార్డుల ప్రదానోత్సవానికి హాజరయ్యారు. దిల్లీలోని మాన్‌సింగ్ రోడ్డు నుంచి రాష్ట్రపతి భవన్‌కు కుటుంబంతో కలిసి ఆయన బయలుదేరిన దృశ్యాలు నెట్టింట వైరల్ అయ్యాయి. తండ్రి అడుగు జాడల్లో ప్రయాణించి నటుడిగా ప్రశంసలు దక్కించుకున్నారు బాలకృష్ణ. గతేడాది 50 ఏళ్ల సినీ ప్రయాణాన్ని పూర్తి చేసుకున్నారు. పౌరాణికం, జానపదం, సాంఘికం, సైన్స్ ఫిక్షన్, బయోపిక్.. ఇలా అన్ని జానర్లను టచ్ చేసిన ఏ-కై-క అగ్ర నటు-డిగా ఆయన తెలుగు ప్రేక్షకుల మది దోచుకున్నారు.



## ఐటి గురించి మాట్లాడితే ఆశ్చర్య పోయారు

### ఇప్పుడు క్వాంటమ్ కంప్యూర్స్ రాబోతున్నాయి

### విల్ కాలేజీ క్యాంపస్‌లో చంద్రబాబు ప్రసంగం

అమరావతి,ఏప్రిల్28(ఆర్ఎన్ఎ): తాను ఐటి గురించి మాట్లాడితే అంతా ఆశ్చర్య పోయారని, ఇప్పుడు క్వాంటమ్ కంప్యూటర్స్ రాబోతున్నాయని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. హైదరాబాద్‌లో 14 నెలల్లోనే గతంలో హైటెక్ సిటీ పూర్తి చేసినట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. భవిష్యత్ అంతా ఐటీదేనని అప్పట్లో తల్లిదండ్రులకు పిలుపునిచ్చామని చెప్పారు. స్టార్టప్ కంపెనీల కోసం వి-లాంచ్ పాడ్ 2025ని చంద్రబాబు ఆవిష్కరించారు. అమరావతిలోని విట్ వర్సిటీలో అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. 'ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా భారతీయులు ఉంటారు. అందులో అగ్రస్థానంలో తెలుగువారు ఉంటారన్నారు. మే 2న ప్రధానమంత్రి మోదీ అమరావతికి వస్తున్నారు. ప్రధాని చేతుల మీదుగా అమరావతి పునఃప్రారంభం కాబోతోంది. అప్పట్లో ఐటీని ప్రమోట్ చేశా.. ఇప్పుడు క్వాంటమ్ టెక్నాలజీని ప్రమోట్ చేస్తున్నా. ఒకప్పుడు ప్రభుత్వ అటెండర్ ఉద్యోగానికి కూడా డిమాండ్ ఉండేది. ఇప్పుడు కలెక్టర్ పోస్టు కంటే ఐటీ ఉద్యోగానికే డిమాండ్ ఎక్కువగా ఉంది. విట్ అమరావతిలో 95 శాతం ప్లేస్‌మెంట్లు వస్తున్నాయి. మీరు ఉద్యగంలో సంతృప్తి చెందవద్దు.. కొత్త సంస్థలు స్థాపించండి. సిలికాన్ వ్యాలీలో కంపెనీల సీఈవోలంతా తెలుగోళ్లు, భారతీయులే. తీవ్రవాదం సమస్యలు భారత్‌ను ఏమీ చేయలేవు' అని చంద్రబాబు అన్నారు. వచ్చేనెల 2న ప్రధాని మోదీ అమరావతికి వస్తున్నారు. ప్రధాని రాక కోసం పూర్తిస్థాయి ఏర్పాట్లు చేస్తోంది ఏపీ ప్రభుత్వం .. లక్షలాదిగా రైతులు, ప్రజలు తరలి రావడానికి ఏర్పాట్లు చేస్తున్నారు.. సెక్రటేరియట్ వెనుక స్థలంలో అతిపెద్ద సభ ఏర్పాటు చేస్తున్నారు.. ఆ ఏర్పాట్లపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు.. అమరావతి పునర్నిర్మాణానికి ప్రధాని మోడీని సీఎం స్వయంగా ఆహ్వానించారు.. సభకు ప్రధాని మోడీ, మధ్యాహ్నం 3:25కి వస్తారు.. 3:32కి వేదిక మీదకు వస్తారు.. 3:50కి 11 నిముషాల అమరావతి పనుల వీడియో ప్లే అవుతుంది.. 4:05 నుంచి 40 నిముషాలు ప్రధాని నరేంద్ర మోడీ ప్రసంగిస్తారు.. ఆ తరువాత ప్రధాని నరేంద్ర మోడీ బయల్దేరి వెళ్తారు? అయితే? మోడీ రాక సమయంలో భారీ బందోబస్తు ఏర్పాట్లు ఉంటాయి.. అలాగే రైతులు చేరుకోవడానికి కావాల్సిన ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేయాలని సీఎం ఆదేశించారు. ఇకపై ప్రధాని మోడీ పర్యటన పూర్తయ్యే వరకు ప్రతీరోజూ సీఎం సమీక్షలు నిర్వహించనున్నారు..ఈ సందర్భంగా మహాత్మా గాంధీ బ్లాక్, వి.వి.గిరి బ్లాక్, దుర్గాబాయి దేశముఖ్ బ్లాక్ నూతన భవనాలను ఆయన ప్రారంభించారు.



2లో..

### తిరుపతి జిల్లాలో ఘోరరోడ్డు ప్రమాదం



2లో..

### చెత్త సేకరణకు అధిక ప్రాధాన్యం మంత్రి నారాయణ వెల్లడి

## కాశ్మీర్‌లో కొనసాగుతున్న ఉగ్రవాదుల వేట

నలుగురు ముష్కరులు నక్కిన స్థావరాల గుర్తింపు

దొరికినట్లే దొరికి తప్పించుకుంటున్న ఉగ్రవాదులు

ఆక్రమిత కాశ్మీర్‌లో ఉగ్రస్థావరాలు లేపేస్తున్న పాక్

పాక్ గుండెల్లో గుబులు.. ఉగ్రవాదులను తరలిస్తున్న దాయాది సైన్యం? పీవోకేలోని ఉగ్రవాద లాంచ్ ప్యాడ్‌లను పాకిస్థాన్ సైన్యం ఖాళీ చేయిస్తున్నట్లు నిఘావర్గాల సమాచారం.



2లో..

## పర్యాటకుల ప్రాణాలు కాపాడలేకపోయాం

కాశ్మీర్ అసెంబ్లీలో సిఎం ఒమర్ అబ్దుల్లా వ్యాఖ్యలు

మృతులకు ఘనంగా నివాళి అర్పించిన అసెంబ్లీ

పహల్గాం దాడిపై చర్చించేందుకు అక్కడి అసెంబ్లీ నేడు అత్యవసరంగా సమావేశమైంది. ఈ సందర్భంగా ఒమర్ అబ్దుల్లా మాట్లాడుతూ ఇలాంటి దాడులు గతంలో చాలా చూశాం. కానీ, బైసరన్‌లో ఇంత పెద్ద స్థాయిలో దాడి చేయడం మాత్రం 21 ఏళ్లలో ఇదే తొలిసారి. మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు ఎలా క్షమాపణలు చెప్పాలో కూడా తెలియడం లేదు. రాష్ట్రానికి వచ్చిన పర్యాటకులను సురక్షితంగా తిరిగి పంపాల్సిన బాధ్యత మాదే.



2లో..



2లో..

### తెలంగాణ ఇచ్చిన సోనియాను దేవత అనలేదా

తెలంగాణ విలన్ కాంగ్రెస్ పార్టీ అని ఎలా అంటారు

అక్రమంగా పదిలక్షల కోట్లు సంపాదించినకెసిఆర్

కెసిఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రులు ఉత్తమ్,కెమటిరెడ్డి



2లో..

### సిఎస్‌గా రామకృష్ణారావు నియామకం

## ఖజానా ఖాళీ చేసి మాపై నిందలా..?

నేను సిఎం అయిన రెండోరోజే గుండెపగిలిన కెసిఆర్

అక్కసు వెళ్లగక్కేలా కెసిఆర్ ఎల్కతుర్తి ప్రసంగం

బిఆర్ఎస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదు

ఎమ్మెల్యేలదే కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత

నమ్ముకున్న వారికే పదువులు వస్తాయి

జానారెడ్డి నివాసంలో సిఎం రేవంత్ చర్చలు



"ఎమ్మెల్యేలు ప్రజల్లోకి వెళ్లాలి. ఎమ్మెల్యేలు వెళ్తేనే.. ప్రజల్లోకి పథకాలు వెళ్తాయి. పార్టీలో ఓపికగా ఉంటే పదవులు వస్తాయి. ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే పార్టీ నేతలే నష్టపోతారు" అని రేవంత్ హెచ్చరించారు.

హైదరాబాద్: తాను సీఎం అయినా రెండో రోజే కేసీఆర్ గుండె పగిలిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభలో గులాబీ బాస్ కేసీఆర్ చేసిన వ్యాఖ్యలకు సీఎం రేవంత్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. మీడియా ప్రతినిధులతో చిట్ చాట్ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రసంగంలో పసలేదని.. ప్రభుత్వంపై ఆయన అక్కసంతా వెళ్లగక్కారని విమర్శించారు. కేసీఆర్ పదేళ్లలో రాష్ట్ర ఖజానా ఖాళీ చేసి మాపై నిందలు వేస్తున్నారని ఫైర్ అయ్యారు. కేసీఆర్ ఎన్ని చెప్పినా.. బీఆర్ఎస్ ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని అన్నారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభలో కేసీఆర్ అభద్రతాభావంతో మాట్లాడారన్నారు. కేసీఆర్ ప్రసంగంలో స్పష్టతే లేదన్నారు. మా పిల్లలనే అసెంబ్లీలో ఎదుర్కొలేక పోతున్నారని కేసీఆర్ అంటున్నారు.. వాళ్ళు పిల్లలు అని తెలిశాక మరీ అసెంబ్లీకి ఎందుకు పంపిస్తున్నారని కౌంటర్ ఇచ్చారు. మేం కక్ష సాధింపు చర్యలకు దిగమని.. తాను ఇంకో 20 ఏండ్లు రాజకీయాల్లో ఉంటానని తెలిపారు. కేటీఆర్ కేసు అయినా.. ఫోన్ ట్యాపింగ్ కేసు అయినా చట్టపరంగానే ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు. కేసీఆర్ మాదిరిగా చట్టానికి వ్యతిరేకంగా కేసులు పెట్టి జైల్లో వేయించమన్నారు. బీఆర్ఎస్ నేతల అరెస్టులపై డిమాండ్లు వస్తున్నాయని.. కానీ చట్టప్రకారమే నడుచుకుంటామని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర పథకాల ప్లానింగ్ కే సరిపోయిందని.. ఇకపై పథకాల గ్రౌండింగ్ పై ఫోకస్ పెడతామని చెప్పారు. కేసీఆర్ మాదిరిగా లాంఛింగ్.. క్లోజింగ్ స్కీములు ఉండవని.. ఏదైనా ఒక పథకం ప్రారంభిస్తే అర్హులకు అందేవరకు పని చేస్తానని అన్నారు. రేవంత్ రెడ్డి చెప్పింది చేస్తాడు అనే నమ్మకం కలిగేలా పని చేస్తానని పేర్కొన్నారు. ఎల్కతుర్తిలో జరిగిన భారాస రజతోత్సవ సభపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. కేసీఆర్ ప్రసంగంపై తీవ్ర విమర్శలు చేశారు. ఆయన ప్రసంగం అక్కసుతో కూడుకున్నదని ఆరోపించారు.'కేసీఆర్ ఖజానాను ఖాళీ చేసి మాపై నిందలు వేస్తున్నారు. భారాసను నమ్మే స్థితిలో ప్రజలు లేరు. కేసీఆర్

మిగతా 2లో




2లో..

### గ్రూప్-1 స్టేపై టీజీపీఎస్సీ అప్పీల్




2లో..

### సిఎం రేవంత్ భయానికే అసెంబ్లీకి కెసిఆర్ డుమ్మా

కాంగ్రెస్‌ను పొగిడి..ఇప్పుడు విమర్శలా

మండిపడ్డ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

ఉదయం

## గ్రూప్-1 స్టేపై టీజీపీఎస్సీ అప్పీల్

హైదరాబాద్: గ్రూప్-1 అభ్యర్థుల నియామకంపై హైకోర్టు స్టే విధించిన నేపథ్యంలో అంశంపై టీజీపీఎస్సీ కీలక నిర్ణయం తీసుకుంది. గ్రూప్-1 పరీక్షపై టీజీపీఎస్సీ అప్పీల్ దాఖలు చేసింది. సింగిల్ బెంచ్ ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులపై సవాల్ చేసింది. ఈ పిటిషన్‌పై మంగళవారం తెలంగాణ హైకోర్టులో విచారణ జరగనుంది. హైకోర్టు ఉత్తర్వులతో తెలంగాణలో గ్రూప్ 1న నియామకాలు సందిగ్ధంలో పడ్డాయి. గ్రూప్1 పరీక్షల్లో అక్రమాలు జరిగాయంటూ పలువురు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించారు. 19మంది ప్రభుత్వ ఉద్యోగులు, ఒక నిరుద్యోగ అభ్యర్థి పరీక్షల్లో అక్రమాలపై హైకోర్టును ఆశ్రయించారు. రెండు సెంటర్లలో పరీక్షలు రాసిన వారే ఎక్కువగా ఎంపిక కావడంపై 20మంది అభ్యర్థులు హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. తెలంగాణ గ్రూప్ 1 పరీక్షల్లో అక్రమాలు జరిగాయంటూ దాఖలైన పిటిషన్లపై విచారణ జరిపిన హైకోర్టు అర్హత సాధించిన అభ్యర్థులకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ జరపాలని పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ఆదేశించింది. వారికి నియామక పత్రాలను మాత్రం తుది తీర్పు తర్వాత అందించాలని ఆదేశించింది. సింగిల్ బెంచ్ ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులపై టీ-జీపీఎస్సీ ఈ నిర్ణయం తీసుకుంది.

## సిఎం రేవంత్ భయానికే అసెంబ్లీకి కెసిఆర్ డుమ్మా

సంగారెడ్డి: గాంధీ కుటుంబంపై కేసీఆర్ చేసిన వ్యాఖ్యలను మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ వర్కింగ్ ప్రసిడెంట్ జగ్గారెడ్డి తిప్పికొట్టారు. సీఎం రేవంత్‌రెడ్డి భయానికే కేసీఆర్ అసెంబ్లీకి పోవడం లేదని మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి అన్నారు. కేసీఆర్‌ను కడిగేస్తాడు అని భయం పట్టుకుందన్నారు. అది తప్పించు కోవడానికి అసెంబ్లీకి పోవడం లేదన్నారు. ఈ సందర్భంగా మాజీ సీఎం కేసీఆర్‌పై మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ అంటే నాకు గౌరవం. పరిపూర్ణత చెందిన నాయకుడి అని నేను భావిస్తా. కేసీఆర్ పదేళ్లు సీఎంగా పని చేశారు... చాలా అనుభవజ్ఞులు అని జగ్గారెడ్డి అన్నారు. కానీ..

రేవంత్, కేసీఆర్ సభలో ఎదురు పడండి తెలంగాణ శాసనసభ ఎట్లా ఉంటాదో చూద్దాని సవాల్ విసిరారు. నిన్న రజతోత్సవ సభలో కేసీఆర్ వ్యాఖ్యలపై జగ్గారెడ్డి ఫైర్ అయ్యారు. గాంధీ కుటు-ంబం కోసం నెలలు నెలలు వెయిట్ చేసింది నిజం కాదా? అని ప్రశ్నించారు. తెలంగాణ ఇచ్చే వరకు గాంధీ కుటు-ంబం హీరో అని కొనియాడారు. తెలంగాణ ఇచ్చిన తర్వాత డబ్లికేట్ గాంధీలు అయ్యారా? అని ప్రశ్నించారు. ప్రజల పట్ల కాంగ్రెస్ హీరో అని.. ప్రతిపక్షానికి విలన్ అన్నారు. బీఆర్ఎస్ ఉనికి కాపాడుకునే పనిలో సభలో జరిగిందన్నారు.. కేసీఆర్ పదేళ్లు సీఎంగా పని చేశారు... చాలా అనుభవజ్ఞులని జగ్గారెడ్డి అన్నారు. ఇప్పుడు గతాన్ని మర్చిపోయి మాట్లాడారని.. డుబ్లికెట్ గాంధీలు అనడం ఆశ్చర్యం అనిపించిందని జగ్గారెడ్డి చెప్పారు. కేసీఆర్ తెలంగాణ నినాదం నుంచి వెనక్కి తగ్గాలని అనుకున్న సమయంలో ఆయన్ని లేపింది కాంగ్రెస్ నేతలే అని సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర విభజన జరగాలి అని మా పార్టీ నేతలే వెనక నిలబడి నడిపించారన్నారు. కాంగ్రెస్ నాయకత్వం వెనకాల లేకుంటే కేసీఆర్ దీక్ష జరిగేది కాదు.. ఇది వాస్తవం విమర్శ కోసం చెప్పడం లేదు. రాహుల్ గాంధీ పై కేసీఆర్ మాట జారాడు. మీ మాట పై మీకే విలువ లేదా..? సోనియా గాంధీ లేకుంటే తెలంగాణ వచ్చేది కాదు అని చెప్పింది నువ్వే కదా..? రాహుల్ గాంధీ తెలంగాణ ఇచ్చేయండి అని చెప్పిన తర్వాతే ... పక్రియ మొదలైంది. అప్పుడేమో.. రాహుల్..సోనియా గాంధీ దేవుళ్ళు అన్నావు. ఇప్పుడు కేసీఆర్ కడుపు నిండి ఉన్నది కాబట్టి దయ్యాలు అయ్యారా ఇవాళ. కేసీఆర్ అనవసరంగా మాట తూలుతున్నారు. నీ పార్టీకి నువ్వు ఎట్లా ప్రచారం చేశావో.. మా పార్టీకి రాహుల్ గాంధీ ప్రచారం చేశారు. రాహుల్ గాంధీ గురించి మాట్లాడిన మాటలకు క్షమాపణ చెప్పాలి. బేషరతుగా క్షమాపణ చెప్పాలి. కేసీఆర్ అంటే నాకు గౌరవం. పరిపూర్ణత చెందిన నాయకుడి అని నేను భావిస్తా. కానీ ఈ వయసులో ఇంత దిగజారి మాట్లాడుడు అవసరమా..? ఎథిక్స్ తో రాజకీయాల్లో ఉన్న కుటుంబం కేవలం రాహుల్ గాంధీ కుటుంబమే. బ్రిటిష్ పాలన లో కూడా లక్షల కోట్లు- ఆస్తులు ధారాదత్తం చేసిన కుటుంబం రాహుల్ గాంధీ కుటుంబం. బీఆర్ఎస్ ఢిల్లీకి సంచులు మోయలేదా..? ఢిల్లీ.. ఒరిస్సా.. పంజాబ్.. కర్ణాటక.. తమిళనాడు.. డబ్బులు పంపింది నువ్వు కాదా..? ఆరేడు రాష్ట్రాలకు సంచులు పంపింది కేసీఆర్ కాదా..?అని జగ్గారెడ్డి వ్యాఖ్యానించారు.

### తెలంగాణ ఇచ్చిన సోనియాను దేవత అనలేదా

నల్గొండ:తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ నే విమర్శిస్తావా అని కేసీఆర్ తీరును మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కమార్ రెడ్డిలు ప్రశ్నించారు. కేసీఆర్ పదేండ్లలో 10 వేల అబద్దాలు ఆడారని వారు విర్శించారు. ఏ మోహం పెట్టుకుని కాంగ్రెస్ ను విమర్శిస్తున్నారని ప్రశ్నించారు. తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ దేవత అని కేసీఆర్ గతంలో అనలేదా అని ప్రశ్నించారు. సోనియా కాళ్లు మొక్కిన వ్యక్తి కేసీఆర్ అని కోమటిరెడ్డి అన్నారు. పదేండ్లలో కేసీఆర్ అక్రమంగా 10 లక్షల కోట్లు సంపాదించారని ఆరోపించారు. కేసీఆర్ హయాంలో అవినీతికి పాల్పడిన అధికారులు కొందరు జైల్లో ఉంటే మరి కొందరు అమెరికాలో ఉన్నారని విమర్శించారు. తాము అబద్దాలు చెప్పి ఉంటే ఎప్పుడో అధికారం లోకి వచ్చే వాళ్లమన్నారు. మేం తల్చుకుంటే బీఆర్ఎస్ కంటే తలదన్నే మీటింగ్ పెట్టగలమన్నారు. తెలంగాణ ఇచ్చిన దేవత సోనియాగాంధీ అని కేసీఆర్ అనలేదా అని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రశ్నించారు. ఇప్పుడు ఆయనే.. తెలంగాణ విలన్ కాంగ్రెస్ పార్టీ అని దారుణంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తెలంగాణ ఇచ్చినప్పుడు కుటుంబ సమేతంగా వెళ్లి సోనియాగాంధీ ఆశీస్సులు తీసుకోలేదా? హైదరాబాద్‌తో కూడిన తెలంగాణను సోనియాగాంధీ ఇచ్చారని అసెంబ్లీలో కేసీఆర్ అనలేదా? ఇచ్చిన ప్రతి హామీని ఈ ప్రభుత్వం క్రమక్రమంగా నెరవేరుస్తోంది. కేసీఆర్ పదేళ్లు అధికారంలో ఉండి రూ.10వేల కోట్లు- దోచుకుతిన్నారు. ధరణి పోర్టల్ తీసుకొచ్చి వేల ఎకరాలు ఆక్రమించుకున్నారు. మంత్రులు, అధికారుల ఫోన్లు ట్యాపింగ్ చేయించి.. అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారు. పదేళ్లు పాలించిన కేసీఆర్.. ఉద్యోగులకు సరిగా జీతాలు కూడా ఇవ్వలేదని విమర్శించారు. మరో దశాబ్ధం నల్గొండ కాంగ్రెస్ దేనన్నారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. అభివృద్ధి విషయంలో తాము ఎక్కడా రాజీపడబోమన్నారు. నల్గొండకు రూ. 700 కోట్లతో రింగ్ రోడ్డు నిర్మిస్తున్నామనిచెప్పారు ఉత్తమ్. కాంగ్రెస్ పార్టీకి ఉమ్మడి నల్గొండ జిల్లా కంచుకోట అని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. భవిష్యత్‌లోనూ కాంగ్రెస్‌ను సమర్థంగా నడిపించే నేతలు ఈ జిల్లాలో ఉన్నారని చెప్పారు. నల్గొండ కలెక్టరేట్‌లో అదనపు బ్లాక్ శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నల్గొండ పట్టణాన్ని మంత్రి కోమటిరెడ్డి అద్భుతంగా తీర్చిదిద్దుతున్నారని కితాబిచ్చారు. గత భారాస ప్రభుత్వం నల్గొండ జిల్లాను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు. డిండి, ఏదుల ప్రాజెక్టులను కేసీఆర్ పదేళ్లపాటు పట్టించుకోలేదు. ఎస్ఎల్‌బీసీ సొరంగం పనులను పదేళ్లపాటు- కేసీఆర్ పట్టించుకోలేదు. ఈ ప్రభుత్వం మళ్లీ పని ప్రారంభించిన కొన్ని రోజులకే దురదృష్టవశాత్తు ప్రమాదం జరిగింది. ఇప్పటికైనా ఎస్ఎల్‌బీసీని పూర్తి చేసి తీరుతాం. మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టుకు నల్గొండ జిల్లా నాయకులం ముక్తకంఠంతో మద్దతు తెలుపుతున్నాం. ప్రాజెక్టులకు భూసేకరణ విషయంలో ప్రజలు సహకరించాలి. రైతులను ఒప్పించిన తర్వాతే ప్రాజెక్టులకు భూసేకరణ చేస్తాం. డిండి ఎత్తిపోతల పథకాన్ని సంస్థాన్‌నారాయణపురం, చౌటు-ప్పల్ వరకు పొడిగిస్తాం. పూడిక వల్ల ఎస్ఆర్ఎస్పీ ప్రాజెక్టు నీటినిల్వ సామర్థం తగ్గింది. ఎస్ఆర్ఎస్పీ ఫేజ్-2 పనులను పూర్తి చేస్తే.. ఉమ్మడి నల్గొండ జిల్లాకు నీటి సమస్య తీరుతుంది. సాగునీటి రంగంలో రూ.1.81 లక్షల ఖర్చు చేసి, భారాస నేతలు జేబులు నింపుకొన్నారు. భారాస నేతల కమీషన్ల కక్కుర్తి వల్లే, రూ.లక్ష కోట్లకుపైగా ఖర్చు చేసిన కాళేశ్వరం నాణ్యత లోపించి మూడేళ్లలోనే కూలిపోయింది.

# పర్యాటకుల ప్రాణాలు కాపాడలేకపోయాం



శ్రీనగర్: పహల్గామ్ ఉగ్ర దాడిని ఖండిస్తూ జమ్మూకాశ్మీర్ అసెంబ్లీ తీర్మానం చేసింది. మృతులకు ఘనంగా నివాళి అర్పించింది. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఆసక్తికర ప్రసంగం చేశారు. పహల్గామ్ ఉగ్ర దాడి తర్వాత దేశంలోని ప్రతి ప్రాంతం ఆవేదనకు గురైందన్నారు. ఉత్తరం నుంచి దక్షిణం వరకు.. తూర్పు నుంచి పడమర వరకు ఇలా ప్రతి ప్రాంతం దిగ్భ్రాంతికి గురైందని గుర్తుచేశారు. ఉగ్ర దాడి తర్వాత కాశ్మీర్ అంతా ఐక్యంగా ఉందని గుర్తుచేశారు. ఇక లోయలో ఉగ్రవాదం అంతం కావడం ఖాయమన్నారు. ఇక ఉగ్ర దాడిలో చనిపోయిన 26 మంది పేర్లను సభలో చదివి వినిపించారు. ఈ దాడిలో తండ్రులను కోల్పోయిన పిల్లలకు తాను ఏం సమాధానం చెప్పాలని ఒమర్ అబ్దుల్లా వ్యాఖ్యానించారు. ప్రభుత్వం బాధ్యతగా పర్యాటకులను ఆహ్వానించింది.. కానీ వారికి భద్రత కల్పించలేకపోయామన్నారు. క్షమాపణ చెప్పడానికి కూడా మాటలు రావడం లేదని.. తండ్రులను కోల్పోయిన పిల్లలకు గానీ.. భర్తలను కోల్పోయిన వితంతువులకు ఏం సమాధానం చెప్పాలన్నారు. తాము ఏం తప్పు చేశామని వాళ్లంతా అడుగుతున్నారని.. సమాధానం చెప్పలేకపోతున్నామని ముఖ్యమంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. అతిథులను కాపాడటంలో తాను విఫలమయ్యానని జమ్మూకశ్మీర్‌కు ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా అసెంబ్లీ వేదికగా ప్రకటించారు. కానీ, ఆ 26 మంది ప్రాణాలను అడ్డం పెట్టుకొని తాను రాష్ట్రహోదాను డిమాండ్ చేయబోనని హామీ ఇచ్చారు. ఈ విషయాన్ని జాతి తీవ్ర వేదనల్లో ఉన్నప్పుడు కాకుండా.. మరేదైనా రోజు లేవనెత్తుతానని చెప్పారు.

పహల్గాం దాడిపై చర్చించేందుకు అక్కడి అసెంబ్లీ నేడు అత్యవసరంగా సమావేశమైంది. ఈ సందర్భంగా ఒమర్ అబ్దుల్లా మాట్లాడుతూ ఇలాంటి దాడులు గతంలో చాలా చూశాం. కానీ, బైసరన్‌లో ఇంత పెద్ద స్థాయిలో దాడి చేయడం మాత్రం 21 ఏళ్లలో ఇదే తొలిసారి. మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు ఎలా క్షమాపణలు చెప్పాలో కూడా తెలియడం లేదు. రాష్ట్రానికి వచ్చిన పర్యాటకులను సురక్షితంగా తిరిగి పంపాల్సిన బాధ్యత మాదే. నేను ఆ పనిచేయలేకపోయాను. క్షమాపణలు చెప్పేందుకు నా వద్ద మాటలు కరవయ్యాయిపహల్గాం ఘటన తర్వాత ఏ ముఖం పెట్టు-కొని రాష్ట్రహోదాను డిమాండ్ చేయాలి. నా రాజకీయాలు అంత చౌకబారువి కాదు. గతంలో

రాష్ట్ర హోదా అడిగాము.. భవిష్యత్తులో కూడా అడుగుతాము. కానీ, 26 మంది చనిపోయారు.. ఇప్పుడు రాష్ట్ర హోదా ఇవ్వండి అని కేంద్రాన్ని అడగడం సిగ్గుచేటన్నారు. ప్రజలు మాకు మద్దతు ఇస్తే.. మిలిటెన్సీ, ఉగ్రవాదం అంతమవుతాయి. ఇది దానికి ఆరంభం. ఈ ఉద్యమానికి హాని కలిగించేది ఏదీ మాట్లాడకూడదు, చేయకూడదు. మేము మిలిటెన్సీని తుపాకులతో అదుపు చేయగలం.. కానీ, మాకు ప్రజల మద్దతు అవసరం అని అబ్దుల్లా అసెంబ్లీలో పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, పర్యాటకశాఖ మంత్రిగా వారి కాపాడలేకపోయానన్నారు.

ఏప్రిల్ 22వ తేదీన పహల్గాంలోని బైసరన్ లోయలో సేదతీరుతున్న పర్యాటకులను ఉగ్రవాదులు కాల్చి చంపారు. ఈ క్రమంలో వారి మతం అడిగి మరీ ఈ దారుణానికి ఒడిగట్టడం సంచలనంగా మారింది.

ప్రభుత్వ చర్యలకు ప్రతిపక్ష నాయకుడు సునీల్ శర్మ ప్రశంసించారు. అలాగే ఉగ్రవాద దాడిని ఖండించారు. అఖిలపక్ష సమావేశాన్ని పిలిచినందుకు ముఖ్యమంత్రిని, ప్రత్యేక సమావేశాన్ని పిలిచినందుకు అసెంబ్లీ స్పీకర్ అబ్దుల్ రహీం రాథర్‌ను ప్రశంసించారు.



# సిఎస్‌గా రామకృష్ణారావు నియామకం

## సిఎం రేవంత్‌ను కలిసిన కొత్త సిఎస్

## హెచ్‌ఆర్‌డి వైస్ ఛైర్‌పర్సన్‌గా శాంతికుమారి

హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వ నూతన ప్రధాన కార్యదర్శిగా సీనియర్ ఐఏఎస్ అధికారి కె. రామకృష్ణారావును నియమించింది. ప్రస్తుత సీఎస్ శాంతికుమారి ఈ నెల 30 పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలో తాజాగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం రామకృష్ణారావు ఆర్థిక శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. కొత్త సీఎస్ నియామకంపై గత కొంత కాలంగా ప్రభుత్వం తీవ్ర కసరత్తు చేసింది. సీనియారిటీ- జాబితా ప్రకారం.. రామకృష్ణారావుతోపాటు- ఆరుగురు అధికారులు రేసులో నిలిచారు. వారందరి పేర్లను పరిశీలించిన రాష్ట్ర ప్రభుత్వం సమర్థత, అనుభవాన్ని దృష్టిలో ఉంచుకొని 1991 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన రామకృష్ణారావును సీఎస్‌గా నియమించాలని నిర్ణయించింది. ఈ మేరకు ఆయనను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఈ క్రమంలో రామకృష్ణారావు సోమవారం సిఎం రేవంత్ రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. సిఎం ఆయనను అభినందించారు. ఇదిలావుంటే పదవీవిరమణ చేస్తున్న సీఎస్ శాంతి కుమారికి కీలక బాధ్యత అప్పగించారు. డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సం(ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీ) వైస్ ఛైర్‌పర్సన్ గా శాంతి కుమారి పేరును ప్రభుత్వం ప్రకటించింది. సీఎస్ పదవి విరమణ తర్వాత.. ఆమె ఈ బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ మేరకు ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ డీజీగా అదనపు బాధ్యతలు అప్పగించింది. రాష్ట్ర ప్రభుత్వం తాజాగా కీలక



## లోకాయుక్త, ఉపలోకాయుక్తల ప్రమాణం



రాజ్‌భవన్‌లో ప్రమాణం చేయించిన గవర్నర్

## కాశ్మీర్‌లో కొనసాగుతున్న ఉగ్రవాదుల వేట

శ్రీనగర్: ఓ వైపు పహల్గాం ఉగ్రవాదుల కోసం భద్రతా దళాల వేట ముమ్మరంగా సాగుతోంది. మరోవైపు పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో ఉగ్రస్థావరాలను, పాక్ తరలిస్తోందని సమాచారం అందుతోంది. ఇక పహల్గామ్ నిందితుల్లో ఇప్పటికే ఆ నలుగురి లొకేషన్లను నాలుగుసార్లు ట్రాక్ చేయగా.. వారు త్రుటిలో తప్పించుకొన్నారు. ఒకసారి భద్రతా దళాలు.. ఉగ్రవాదులకు మధ్య కాల్పులు కూడా చోటుచేసుకొన్నాయి. దక్షిణ కశ్మీర్లోని అడవుల్లో దళాలు పలు సందర్భాల్లో వారికి అత్యంత దగ్గరగా వచ్చాయని ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పత్రిక పేర్కొంది. ముఖ్యంగా స్థానికులు ఇచ్చిన సమాచారంతో ఇంటెలిజెన్స్ నెట్‌వర్క్ ఎప్పటికప్పుడు వారి లొకేషన్లను గుర్తిస్తున్నారు. వారు మా కనుచూపు మేరలోకి వచ్చినా.. కాల్పులు జరిపి తప్పించుకొంటున్నారు. ఇక్కడ అడవులు అత్యంత చిక్కగా ఉన్నాయి. మనకు కనిపిస్తున్నా.. ధ్రువీకరించుకోవాల్సి ఉంటుంది. వారిని పట్టుకొని తీరతాం. కొన్ని రోజులు మాత్రమే మిగిలిఉందని ఓ సైనిక అధికారి వ్యాఖ్యానించారు. ఉగ్రవాదులను తొలుత అనంతనాగ్‌లోని పహల్గాం తెహస్లీ వద్ద గుర్తించారు. కానీ, దళాలు అక్కడికి చేరేలోపు వారు చిక్కటి అడవుల్లోకి పారిపోయారు. ఆ తర్వాత కుల్గాం అడవుల్లో వారి కదలికలు కనిపించాయి. అక్కడికి చేరుకొన్న భద్రతా దళాలపై కాల్పులు జరిపి పారిపోయారు. అనంతరం తిరిగి త్రాల్ కొండల్లో వారు ఉన్నట్లు- దళాలు గుర్తించాయి. అక్కడి నుంచి

వారు జారుకొన్నాక కొకెర్నాగ్‌లో లొకేషన్ బయటపడింది. వారు ప్రస్తుతం ఈ ప్రాంతం చుట్టు-పక్కలే ఉండొచ్చని చెబుతున్నారు. ఒక గ్రామంలోని ఇంట్లో వారు రాత్రి భోజనానికి వెళ్లగా అక్కడికి దళాలు చేరుకోవడంతో.. ఆహారం తీసుకొని వారు పారిపోయినట్లు- సైనికాధికారి వెల్లడించారు. ప్రస్తుతం ఉగ్రవాదులు తమకు అవసరమైన నిత్యావసరాల సేకరణలో అత్యంత అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. సాధారణంగా వీరు గ్రామాల సమీపంలోకి వెళ్లినప్పుడు అక్కడ ఉండే స్థానిక సహాయకులను సంప్రదించి అడవుల్లోకి ఆహారం తెప్పించుకొంటారు. ఆ సమయంలో దళాలకు హ్యూమన్ ఇం-టె-లిజెన్స్ లభిస్తుంది. కానీ వీరు చాలా అప్రమత్తంగా ఉన్నారని అధికారులు చెబుతున్నారు. ఉగ్రవాదులు కిష్ట్‌వార్ ప్రాంతంలోకి ప్రవేశిస్తే.. భద్రతా దళాలకు సమస్యలు రావొచ్చని భావిస్తున్నారు. ఇక్కడి పర్వతాలు పహల్గాం వైపు శిఖరాలతో కలిసి ఉంటాయి. తక్కువ మంచు ఉండటంతో.. ఉగ్రవాదులు అక్కడి నుంచి వారు చిక్కటి అడవులు ఉన్న జమ్మూ ప్రాంతంలోకి ప్రవేశించడానికి అవకాశం లభిస్తుంది. ప్రస్తుతం ఆర్మీ, సీఆర్పీఎఫ్, జమ్మూకశ్మీర్ పోలీసులు పహల్గాం చుట్టు-పక్కల అడవులను జల్లెడ పడుతున్నారు. ఉగ్రవాదులు బైసరన్ లోయలో కొందరు సందర్శకుల నుంచి మొబైల్ ఫోన్లు లాక్కొన్నారు. తమ వారితో మాట్లాడేందుకు వాటిని వాడొచ్చన్న అనుమానాలు ఉండటంతో టె-క్నికల్ ఇంటెలిజెన్స్ బృందాలు అత్యంత అప్రమత్తంగా ఉన్నాయి. పహల్గాం ఉగ్రదాడితో భారత్- పాకిస్థాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. భారత్ తగిన సమాధానం ఇచ్చే సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఈ తరుణంలో పీవోకేలోని ఉగ్రవాద లాంచ్ ప్యాడ్‌లను పాకిస్థాన్ సైన్యం ఖాళీ చేయిస్తున్నట్లు తెలుస్తోంది. వారిని ఆర్మీ షెల్టర్లు, బంకర్లకు తరలించడం ప్రారంభించింది. ఈ మేరకు నిఘా వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియాలో కథనం ప్రచురితమైంది.

భారత భద్రతా సంస్థలు క్రియాశీలకంగా ఉన్న పలు లాంచ్‌ప్యాడ్‌లను గుర్తించిన నేపథ్యంలో పాక్ ఈ చర్యలు తీసుకుంటు-న్నట్లు- తెలుస్తోంది. పీఓకేలోని కెల్, సర్ది, దుధ్నియల్, అత్ముఖం, జురా, లిపా, పచ్చిబన్, ఫార్వర్డ్ కహుతా, కొట్లి వంటి పలు ప్రాంతాల నుంచి ఉగ్రవాదులను తరలిస్తున్నట్లు- నిఘా వర్గాల సమాచారం. ఉగ్రవాదులు జమ్మూకశ్మీర్‌లోకి చొరబడటానికి ముందు వారు నివసించే కీలక కేంద్రాలుగా ఈ లాంచ్‌ప్యాడ్స్ పనిచేస్తాయి. వీటిలో 150 నుంచి 200 మంది శిక్షణ పొందిన ఉగ్రవాదులు ఉన్నారని, వారంతా చొరబాటుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నాయి. పహల్గాం లో ఏప్రిల్ 22న పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన పాశవిక దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఈ ఘటనతో భారత్, పాక్‌ల ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

# ఖజానా ఖాళీ చేసి మాపై నిందలా..?

అభద్రతాభావంతో మాట్లాడారు. ఆయన ప్రసంగంలో స్పష్టత లేదు. రాహుల్‌గాంధీకి, నాకు గ్యాప్ ఉందనడం అవాస్తవం. రాహుల్‌కు, నాకు ఉన్న అనుబంధం ప్రపంచానికి చెప్పనవసరం లేదు. అవసరాలను బట్టి కేసీఆర్, మోదీ మాటలు మారుస్తున్నారు. దేశానికి ఇందిరాగాంధీ లాంటి ప్రధాని కావాలని రేవంత్‌రెడ్డి అన్నారు. ఎమ్మెల్యేలు ప్రజల్లోకి వెళ్లాలి. ఎమ్మెల్యేలు వెళ్తేనే.. ప్రజల్లోకి పథకాలు వెళ్తాయి. పార్టీలో ఓపికగా ఉంటే పదవులు వస్తాయి. ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే పార్టీ నేతలే నష్టపోతారని రేవంత్ హెచ్చరించారు. కేసీఆర్ సభకు అవసరమైనన్ని బస్సులు సమకూర్చినప్పటికీ, గతంలో ఖమ్మంలో రాహుల్ గాంధీ సభకు బస్సులు ఇవ్వకపోవడం మోసపూరిత చర్య అని మండిపడ్డారు.ఫోన్ ట్యాపింగ్ కేసుల గురించి రేవంత్ మాట్లాడుతూ.. చట్టం మేరకే చర్యలు తీసుకుంటామని, కేసీఆర్ లాగా నేను చట్టాన్ని అతిక్రమించను అని ఆయన అన్నారు. కేటీఆర్ మీద ఉన్న కేసులు కూడా చట్ట ప్రకారమే సాగిస్తామని స్పష్టం చేశారు. కాగా, అసెంబ్లీ సమావేశాల్లో తాను చేసిన వ్యాఖ్యలే కేసీఆర్ సభలో పునరావృతం చేశారని విమర్శించారు. కొంత మంది అధికారుల పని తీరు తెలిసినా, అవసరంగా ఉన్న కారణంగా వారి సేవలను కొనసాగించాల్సి వస్తోందన్నారు. కలెక్టర్ల మార్పు వేరే విషయమని, అవసరమైన మార్పులు చేసుకుంటామని వివరించారు. నన్ను నమ్ముకున్న వారిని నేను ఎప్పటికీ మర్చిపోనని, నన్ను నమ్మిన వారిలో ఒకరైన దయాకర్‌కు ఎమ్మెల్సీ పదవి వచ్చిందని చెప్పారు. ఓపికగా ఉన్న వారికే తన నుండి బాధ్యతలు వస్తాయని, బయటకి వెళ్లి విమర్శలు చేస్తే తనపై బాధ్యత ఉండదని అన్నారు. ఈ సందర్భంగా మావోయిస్టుల అంశంపై జానారెడ్డితో చర్చ జరిగినట్లు చెప్పారు. గతంలో మావోయిస్టులతో చర్చలు నిర్వహించిన అనుభవం జానారెడ్డి, కేకేలకు దగ్గర ఉందని, ఇప్పుడు కూడా అదే విధంగా వ్యవహరించేందుకు అధిష్టానం నిర్ణయాన్ని ఎదురుచూస్తున్నామని వెల్లడించారు. పార్టీ హైకమాండ్ కు సమాచారం ఇచ్చి, పీస్ కమిటీ రిక్వెస్ట్ పంపిస్తామని తెలిపారు. జానారెడ్డితో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ అయ్యారు. మావోయిస్టులతో చర్చల కోసం శాంతి కమిటీ ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా సీఎం అన్నారు. మావోయిస్టుల అంశంపై జానారెడ్డి, కే కేశవరావు పార్టీలో చర్చిస్తారని తెలిపారు.



## తిరుపతి జిల్లాలో ఘోరరోడ్డు ప్రమాదం

తిరుపతి: ఆంధ్రప్రదేశ్‌లో మరో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది.. తిరుపతిలో జిల్లాలో జరిగిన ఈ ప్రమాదంలో అక్కడిక్కడే ఐదుగురు మృతిచెందారు.. ఈ ఘటనలో మరో ఇద్దరికి తీవ్రగాయాలు అయ్యాయి..



పూతలపట్టు- నాయుడుపేట జాతీయ రహదారిపై పాకాల మండలం తోటపల్లి దగ్గర ఘోరు ప్రమాదం చోటు చేసుకుంది.. కం-టైనర్ వాహనం కిందకు దూసుకెళ్లింది కారు.. ఈ ఘటనలో ఐదుగురు వ్యక్తులు అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు.. ప్రమాదంలో మరో ఇద్దరికి తీవ్రగాయాలు కాగా.. వెంటనే ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.. మృతుల్లో ఇద్దరు పురుషులు, ఇద్దరు మహిళలు, 9 ఏళ్ల బాలుడు ఉన్నట్టు పోలీసులు చెబుతున్నారు.. అందరూ ఒకే కుటుంబానికి చెందిన వారిగా గుర్తించారు.. ప్రమాదానికి గురైన వాహనం.. తమిళనాడు రిజిస్ట్రేషన్ నంబర్ కలిగి ఉండడంతో.. మృతులు కూడా ఆ రాష్ట్రానికి చెందినవారిగానే అనుమానిస్తున్నారు..

## చెత్త సేకరణకు అధిక ప్రాధాన్యం మంత్రి నారాయణ వెల్లడి

విజయవాడ: చెత్త సేకరణకు మున్సిపల్ శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని మంత్రి నారాయణ తెలిపారు. సోమవారం స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో కెపాసిటీ- బిల్డింగ్, బిహేవియరల్ చేంజ్‌పై ఒక రోజు వర్క్‌షాప్ నిర్వహించారు. వర్క్ షాప్‌నకు మంత్రి నారాయణ, కార్పొరేషన్ చైర్మన్ పట్టాభిరామ్, మున్సిపల్ శాఖ ఉన్నతాధికారులు, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు. మున్సిపాలిటీల్లో సాలిడ్ వేస్ట్, లిక్విడ్ వేస్ట్ తొలగించడం ఎంతో సవాల్‌తో కూడినదని అన్నారు. రాష్ట్రంలోని మున్సిపాలిటీల్లో 6500 టన్నుల సాలిడ్ వేస్ట్ ప్రతి రోజూ వస్తుందని చెప్పారు. ఏరోజు కారోజు ఈ చెత్తనంతా తొలగించాలని అన్నారు. గత జగన్ ప్రభుత్వం 80 లక్షల టన్నుల చెత్తను వదిలి వెళ్లిందని మంత్రి నారాయణ అన్నారు.




## గేట్ వే ఆఫ్ అమరావతిగా బందరు పోర్టు

మచిలీపట్నం: గేట్ వే ఆఫ్ అమరావతిగా బందరు పోర్టు మారేందుకు అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని మంత్రులు అన్నారు. ఇన్లాండ్ వాటర్ వేస్ అభివృద్ధి చేయడం ద్వారా అమరావతి నిర్మాణంలో కూడా పోర్టు భాగస్వామిగా మారబోతోందన్నారు. పోర్టు పనులు త్వరగా పూర్తి చేయడం ద్వారా పోర్ట్ బేస్డ్ ఇండస్ట్రీలు కూడా ఎక్కువగా మచిలీపట్నంలో ఏర్పడేందుకు అవకాశాలు ఉంటా యన్నారు. మచిలీపట్నంలో పోర్టు పనులను మంత్రులు కొల్లు రవీంద్ర , బీసీ జనార్దన్ రెడ్డిలు పరిశీలించారు. ఈ సందర్భంగా పోర్టు నిర్మాణ స్థితిని మంత్రులకు కాంట్రాక్ట్ సంస్థ ప్రతినిధులు వివరించారు. ఈ క్రమంలో సోమవారం మంత్రులు కొల్లు రవీంద్ర, బీసీ జనార్దన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ..

ఇప్పటి వరకు నాలుగు బెర్తుల పనులు, రోడ్డు పనులు, విజయవాడకు అనుసంధానించే పనులు 40 శాతం పూర్తయ్యాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పోర్టు పనులపై ఎప్పటికప్పుడు సమీక్ష చేస్తున్నారని, మరోవైపు బందరులో టూరిజం హబ్ ఏర్పాటు పనులు చేస్తున్నామని, సర్ఫ్యాట్ టూరిజం అభివృద్ధి చేసి ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రులు కొల్లు రవీంద్ర, బీసీ జనార్దన్ రెడ్డి తెలిపారు. మార్చి 2026 నాటికి మచిలీపట్నం ఫిషింగ్ హార్బర్ పూర్తి చేయాలనే లక్ష్యంతో

కాల పరిమితి పొడిగింపు చేశాం అని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తెలిపారు. గత ప్రభుత్వంలో ఫిషింగ్ హార్బర్ పనులు నిలిచిపోయాయని, హార్బర్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలనే ఆలోచనతో దాదాపు రూ.422 కోట్లతో నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. ఇప్పటికే దాదాపు 57 శాతం పనులు పూర్తయ్యాయి కానీ కీలకమైన పనుల్లో జాప్యం జరిగిందన్నారు.

# బద్వేల్ న్యాయవాదుల సంఘం ఆద్వర్యంలో నిరసన ర్యాలీ




**బద్వేలు ఉదయం ప్రతినిధి**

జమ్మూ కాశ్మీర్ లో ని పహల్గాం లో పర్యాటకులపై కొంతమంది మతోన్మా త తీవ్రవాదులు దాడులు చేసి వారిని మతం అడిగి మరీ అత్యంత కిరాతకంగా చంపడాన్ని నిరసిస్తూ బద్వే లు న్యాయవాదులు మతోన్మాద తీవ్రవాద చర్యలకు వ్యతివేకంగా సోమవారం ర్యాలి చేసి నీరసన తెలియజేసారు. న్యాయవాదులు మాట్లాడుతు అమాయకపు పర్యాటకులను మతం అడిగి మరి 26 మందిని నిర్దాక్షిణ్యంగా చంపడం చాల హేమమైన చర్యగా బావించారు. దీని దీని వెనుక పాకిస్థాన్ దేశం హస్తం ఉందని ఆదారాలు కూడా ఉన్నందున ఆ దేశానికి సరైన బుద్ధి చెప్పాలని. భారత ప్రభుత్వాన్ని కోరుచు భవిష్యత్ లో ఇలాంటి మరలం జరగ కుండా తీవ్ర వాదంపై కఠిన నిర్ణయాలు తీసుకోవలసిన సమయం ఆసన్నమైంది. తీవ్ర వాదంపై భారత దేశ ప్రభుత్వం తీసుకొను ఏ చర్యకైనా భారత దేశ ప్రజల సంపూర్ణ మద్దతు ప్రభుత్వానికి ఉంటుంది అని తెలియచేసారు. తీవ్రవాదుల చేతుల్లో ప్రాణాలు కోల్పోయిన మృతుల కుటంబాలకు ప్రగాడే సాను భూతని తెలియ జేసారు.

ఈ నిరసనలో న్యాయ వాదుల సంఘం ప్రెసిడెంట్ కృష్ణ జనరల్ సెక్రెటరీ మురళి క్రిష్ణ, సీనియర్ న్యాయ వాదులు. బ్రహ్మారెడ్డి.. రాజేశ్వరరావు. ప్రదీష్ కుమార్ పవార్, ఓబుల్ రెడ్డి, సూర్య నారాయణరెడ్డి, సురేష్ బాబు, శ్రీదర్ నాయుడు, బొల్లు బాస్కర్, దామోదర్, పోలు ప్రవీన్, పోలు రేవంత్, నూతి శ్రీనివాసులు, రమణా రెడ్డి, విజయ్ కుమార్, రాజ్ కుమార్, సుబ్బరాయుడు పలువురు న్యాయవదులు పాల్గొన్నారు.

# రైతులకు భూమి అంటే ఆత్మగౌరవం విశ్వాసం హక్కు:

**హుస్నాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**

భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ లోని శ్రీ ఫంక్షన్ హాలులో భూభారతి చట్టంపై నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, ఇతర అధికారులు.హనుమకొండ రైతులకు భూమి అంటే ఆత్మగౌరవం, విశ్వాసం, హక్కు అని, రైతుల హక్కులను కాపాడేందుకే భూభారతి చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.

సోమవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూరులోని శ్రీ ఫంక్షన్ హాలులో రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన భూభారతి చట్టం పై అవగాహన సదస్సును నిర్వహించారు.

ఈ సందర్భంగా భూభారతి చట్టంలోని మార్గదర్శకాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రదర్శించగా మార్గదర్శకాలను హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్ చదివి వినిపించారు.

భీమదేవరపల్లి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు, ప్రజలు అడిగిన పలు భూ సమస్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్, ఆర్టీవో రాథోడ్ రమేష్, స్థానిక తహసిల్దార్ ప్రవీణ్ కుమార్ సమాధానమి చ్చారు.




భూభారతి చట్టం అవగాహన సదస్సులో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ. రైతులకు భూమి అంటే ఆత్మగౌరవం, విశ్వాసం, హక్కుగా భావిస్తారని పేర్కొన్నారు. రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలన్నీ నివారించేందుకే భూభారతి చట్టాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. మన వంగర వాసి, పూర్వ ప్రధాని పీవీ నరసింహారావు హయాంలో భూ సంస్కరణాలు తీసుకొచ్చారని అన్నారు. ముఖ్యమంత్రిగా ఎన్టీఆర్ హయాంలో పట్వారి వ్యవస్థను రద్దు చేసి మండల వ్యవస్థను తీసుకువచ్చారని పేర్కొన్నారు. ప్రస్తుతం భూముల విలువలు పెరిగిన తర్వాత భూ సమస్యలు ఎక్కువయ్యాయని అన్నారు. ధరణి వచ్చిన తర్వాత అనేక కారణాల వల్ల రైతులు, ప్రజలు ఇబ్బందులు పడ్డారని అన్నారు. భూభారతి చట్టం ద్వారా పారదర్శకంగా భూ సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన సాగిస్తుందన్నారు. భూ సమస్యలను పరిష్కరించాలనే లక్ష్యంతో భూభారతి చట్టాన్ని తీసుకువచ్చిందన్నారు. ఆధార్ కార్డు మాదిరిగానే భూదార్ కార్డును తీసుకు వస్తున్నట్లు తెలిపారు. భూమికి సంబంధించి స్పష్టమైన, ఎలాంటి విభేదాలు లేకుండా భూ భారతి చట్టం ద్వారా పరిష్కారమవుతాయన్నారు.

రాష్ట్రంలో భూ సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్రంలో ఉన్న 500 పైచిలుకు మండలాల్లో భూభారతి చట్టం ద్వారా భూ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. భూభారతి చట్టం రైతుల చుట్టం అని పేర్కొన్నారు. రైతులు ప్రజలు ఈ చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. హక్కులు, గౌరవాన్ని బాధ్యతగా పొందడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.

ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూ భారతి చట్టంలోని మార్గదర్శకాలను తెలియజేసేందుకే అవగాహన సదస్సును నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సర్వే ద్వారా చుట్టుపక్కల రైతులకు నోటీసులు ఇచ్చి మోకాపై ఎంత విస్తీర్ణం ఉందో దాన్ని సర్వే చేస్తారని పేర్కొన్నారు.

తప్పుగా ఇచ్చిన పట్టాదారు పాస్ పుస్తకాలను క్యాన్సిల్ చేస్తామన్నారు. మ్యుటేషన్, విరాసత్ భూములకు సంబంధించి ఏర్పడిన ఇబ్బందులు కూడా ఈ చట్టం ద్వారా త్వరగా పరిష్కారం అవుతాయన్నారు. సాదా బైనామాకు వచ్చిన దరఖాస్తులను ఆర్డీవో స్థాయిలో విచారణ జరిపించి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామన్నారు. భూభారత్ చట్టంలోని మార్గదర్శకాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు.

ఈ వేదిక ప్రాంగణంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డిస్క్ ద్వారా రైతులు ప్రజలకు సంబంధించిన భూ సమస్యలపై అర్జీలను అధికారులు స్వీకరించారు. అదేవిధంగా ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మంజూరైన చెక్కులను మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాలరాజు, ఎంపీడీవో వీరేశం, వ్యవసాయ అధికారిణి పద్మ, ఇతర అధికారులతో పాటు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

# పేదల ఇంటి స్థలాల్లో డాన్ ఆకృత్యాలు

**బద్వేలు ఉదయం ప్రతినిధి**






బద్వేలు మున్సిపాలిటీ పరిధిలో లేడీ డాన్ ఆకృత్యాలు ఇటీవల మరింత పెరిగిపోయాయి నకిలీ ఇంటి పట్టాలు నకిలీ అనుబంధ పత్రాలునకిలీ వాస్తవ సర్టిఫికెట్లు తయారు చేయించి అసలు హక్కుదారుల పై జులూమ్ చేస్తున్నారు అధికార పార్టీ అండతో డాన్ ఇటీవల మరింత రెచ్చిపోతున్నారు బద్వేల్ మండలంలోని ఒక గ్రామానికి చెందిన ఆ డాన్ ఎవరు అనేది అందరికీ తెలిసిన బహిరంగ రహస్యమే. బద్వేలు పట్టణంలోని పలు సర్వే నెంబర్లలో ఈ లేడీ డాన్నకిలీ ఇంటి పట్టాలు నకిలీ అనుబంధ పత్రాలునకిలీ వాస్తవ పత్రాలు తయారు చేయించి హక్కుదారులపై ప్రతాపం చూపుతున్నారు ఈ విషయం సంబంధిత అధికారులకు బాగా తెలుసు ముఖ్యంగా బద్వేల్ పట్టణం నోబుల్ స్కూల్ సమీపంలోని 1779-1 సర్వే నెంబర్లు తాజాగా నకిలీ అనుబంధ పత్రం నకిలీ వాస్తవ సర్టిఫికెట్ పుట్టుకు వచ్చింది 62 ప్లాట్ నెంబర్ పేరుతో నకిలీ అనుబంధ పత్రం నకిలీ వాస్తవ సర్టిఫికెట్ పుట్టించారు ఈ ప్రాంతంలో మూడు సెంట్లు 30 లక్షల రూపాయలు పైగా విలువ చేస్తుంది విలువైన ఇంటి స్థలాలపై నకిలీ ఇంటి పట్టాలు నకిలీ అనుబంధ పత్రాలు నకిలీ వాస్తవ పత్రాలు తయారు చేస్తున్నారు ఇదంతా లేడీ డాన్ ఘనత అని చెప్పాలి ముఖ్యంగా కొన్ని సంవత్సరాల క్రితం పదవి విరమణ చేసిన బద్వేలు మండల తాసిల్దార్ పేరుతో వీటిని పుట్టించడం విశేషం. 62 ప్లాట్ నెంబర్ సంబంధించి 24-6-2010 లో అనుబంధ పత్రం ఒక మహిళ పేరుతో ఇచ్చినట్లు తయారు చేయించారు 2020 లో వాస్తవ సర్టిఫికెట్ ఇచ్చినట్లు మరో నకిలీ సర్టిఫికెట్ తయారు చేశారు విశేషం ఏమంటే నకిలీ వాస్తవ సర్టిఫికెట్ ఇచ్చినట్లు సంతకం చేసిన బద్వేలు మండల తాసిల్దార్ పది సంవత్సరాల క్రితమే పదవి విరమణ చేశారు ఆ తాసిల్దార్ సంతకంతో నకిలీ అనుబంధ పత్రము వాస్తవ సర్టిఫికెట్ పుట్టుకు రావడం ఇప్పుడు ప్రాధాన్యత సంతరించుకుందిఇలాంటి నకిలీ అనుబంధ పత్రాలు నకిలీ వాస్తవ సర్టిఫికెట్లు ఎన్నో ఉన్నాయి ఇందుకు ప్రధాన కారణం లేడీ డాన్ అని తెలుస్తుంది సంబంధిత అధికారులు నిజాయితీగా ఆ లేడీ డాన్ పై చర్యలు తీసుకొని హక్కుదారులకు న్యాయం చేయాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

# కెసిఆర్ ప్రసంగంలో పస లేదు

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**

బీఆర్ఎస్ రజతోత్సవ సభలో భాగంగా కేసీఆర్ ఇచ్చిన ప్రసంగంపై సీఎం రేవంత్ రెడ్డి ఘాటుగా స్పందించారు. కేసీఆర్ స్పీచ్‌లో అసలు పసలేదని, తమ ప్రభుత్వం చేస్తున్న మంచి పనుల వల్ల ఉన్న కడుపుమంటే కనిపిస్తోందంటూ మండి పడ్డారు.

అంతేకాకుండా కర్రెగుట్ట ఆపరేషన్ ఆపాలని, శాంతి చర్చలకు తాము సిద్ధ మంటూ మావోలు పంపిన లేఖపై కూడా స్పందించారు. ఈ శాంతి చర్చల విషయం పై పార్టీ హైకమాండ్‌కు సమాచారం ఇస్తామని, ఆ తర్వాత ఈ విషయంలో ఎలాంటి స్టాండ్ తీసుకో వాలో డిసైడ్ అవుతామని చెప్పారు.

శాంతి చర్చల అంశం పై పార్టీ హైకమాండ్ కి కూడా సమాచారం ఇస్తాం. పార్టీ ఏం నిర్ణయం తీసుకుంటే దానికి కట్టుబడి ఉండాలి. అధిష్టానం కి పీస్ కమిటీ రిక్వెస్ట్ నీ పంపిస్తాం. ఆ వ్యవహారం అంతా జానారెడ్డి.. కేకే చూస్తారు. కేసీఆర్ కి నేను సీఎం అయిన రెండో రోజే గుండె పగిలింది. ఇప్పుడు రాష్ట్రం లో జరుగుతున్న అనర్థాల కు కేసీఆర్ కారణం. ఖజానా అంతా లూటీ చేసింది ఆయన కాదా, కేసీఆర్ స్పీచ్ అంత అక్కసు తో మాట్లాడినట్టు ఉందన్నారు.



కేసీఆర్ సభకు ఎన్ని అంటే అన్ని బస్సులు ఇచ్చాం. ఆర్టీసీకి ఆదాయం కూడా వచ్చింది. బస్సులు ఆపితే సభ ఆగిపోతుంది అని అనుకునేంత ఆలోచన వాళ్ళది అని అన్నారు.

ఖమ్మంలో రాహుల్ గాంధీ సభ కు వాళ్ళు కనీసం బస్సులు కూడా ఇవ్వలేదు. ఆదివారం కేసీఆర్ తన అక్కసు మొత్తం కక్కాడు. కేటీఆర్, హరీష్ లను పిల్లగాల్లు అని కేసీఆర్ అన్నాడు.

మరి ఆ పిల్లగాళ్ళను అసెంబ్లీ కి ఎందుకు పంపిస్తున్నాడు. కేసీఆర్ స్పీచ్ లో పస లేదు సంవత్సరన్నరగా పథకాలు తీసుకొచ్చాం. ఇప్పుడు వాటన్నిటిని స్ట్రీమ్ లైన్ చేస్తున్నాం. ప్రపంచంలో ఇంధిరా గాంధీ కి మించిన యోధురాలు లేదు. ఒక దేశాన్ని ఓడించిన చరిత్ర ఇందిరా గాంధీదే.

కేసీఆర్, మోడీ, వాళ్ళ అవసరాలకు అనుగుణంగా మాట్లాడుతారు. నాకు రాహుల్ గాంధీ మధ్య మంచి రిలేషన్ ఉంది. ఇది ఎవరూ నమ్మాల్సిన అవసరం లేదు అని తెలిపారు.

కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన స్కీం లు ఏ రాష్ట్రంలో అమలు లో లేవు, చివరి 6 నెలలు వీటి పై చర్చ జరుగుతుంది. కగార్ అంశం పై జాతీయ స్థాయిలో చర్చ జరగాలి. కగార్ పై మా పార్టీ నిర్ణయం తీసుకున్నాక ప్రభుత్వ విధానం ప్రకటిస్తాం.

పదేళ్లు మాకు కూడా అవకాశం ఇస్తారు ప్రజలు. పదేళ్లలో ఆయన చేసిన విధ్వంసం సెట్ చేయడానికే ఏడాది సరిపోయింది. కేటీఆర్, హరీష్ లు చిన్న పిల్లలు అసెంబ్లీకి వస్తున్నారు అని నేను ముందే చెప్పాను కేసీఆర్ కూడా ఆదివారం రజతోత్సవ సభలో అదే చెప్పారు.

# కలెక్టరేట్ కు రెండు ఏసీలు, 5 వాటర్ డిస్పెన్సర్లు

**జిల్లా కలెక్టర్ కు అందజేసిన కెనరా బ్యాంక్ అధికారులు**

**నంద్యాల, ఏప్రిల్ 28:-ఉదయం న్యూస్**

కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద కెనరా బ్యాంక్ అధికారుల బృందం జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గారికి ప్రజల సౌకర్యార్థం రెండు ఏసీలు, 5 వాటర్ డిస్పెన్సర్లు అందజేశారు. సోమవారం కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ లకు ప్రజల సౌకర్యార్థం రెండు ఏసీలు, 5 వాటర్ డిస్పెన్సర్లను కర్నూలు లీడ్ డిస్టిక్ మేనేజర్ రామచంద్ర, నంద్యాల కెనరా బ్యాంక్ చీఫ్ మేనేజర్ లు సుబోధ్, టి. అనంత్, రాకేష్ రంజన్, కర్నూల్ బ్రాంచ్ డివిజనల్ మేనేజర్ సురేష్ కుమార్, నంద్యాల మెయిన్ బ్రాంచ్ ఆఫీసర్ శివశంకర్ తదితరులు పరికరాలను అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద కెనరా బ్యాంక్ అధికారుల బృందం జిల్లా కేంద్రానికి పరికరాలు అందజేయడం సంతోషదాయకమని కోరుకుంటూ కెనరా బ్యాంక్ అధికారులకు అభినందనలు తెలిపారు. వేసవి ఉష్ణోగ్రతల దృష్ట్యా కలెక్టరేట్ లోని విజిటర్స్ లాబిన్ లో ప్రజలకు వేసవి తాపాన్ని తగ్గించేందుకు ఒక టవర్ ఏసితో సాధారణ ఎసిసీ కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు. అలాగే పిజిఆర్ఎస్ హాలులో 5 వాటర్ డిస్పెన్సర్లను అర్జీదారుల దాహార్తిని తీర్చేందుకు వినియోగిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి రాము నాయక్, సెక్షన్ సూపర్డెంట్లు తదితరులు పాల్గొన్నారు.డిపిఆర్ఓ, నంద్యాల వారి ద్వారా జారీ



# విజయవంతంగా కొనసాగిన ఉచిత భోజన కార్యక్రమం

**ఉదయం న్యూస్ వనపర్తి.**

34 వ వారం విజయవంతంగా కొనసాగిన ఉచిత భోజన కార్యక్రమం తేదీ 27/04/2025 ఆదివారం నవాబుపేట మండల కేంద్రానికి సంత కొరకు (అంగడి) చుట్టుముట్టు గ్రామాల నుండి మరియు తండాల నుండి దాదాపు 70 గ్రామాల నుండి వచ్చే ప్రజల కొరకు %జీఖ% కుటుంబ ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత భోజనం విజయవంతంగా ముగిసింది మరియు ఈరోజు ఉదయం 6 గంటలకు ఫతేపూర్ కాకర్లపాడు మైసమ్మ దేవత ఆలయము దగ్గర వానర సమూహమునకు (కోతులకు) పండ్లు ఆహారముగా పంపిణీ చేయడం జరిగిందివి నరసింహ చారి జెకె ట్రస్ట్ చైర్మన్ తెలిపారు.

# మిస్ ఇండియా పోటీలకు ముస్తాబవుతున్న హైదరాబాద్:

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



హైదరాబాద్ నగరం 72వ మిస్ వరల్డ్-2025 పోటీల కు ఆతిథ్యం ఇవ్వడానికి సర్వం సిద్ధమైంది. మే 7వ తేదీ నుంచి మే 31వ తేదీ వరకు ఈ ప్రతిష్ఠాత్మకమైన అందాల పోటీలు జరగనున్నాయి. ఈ వేడుకకు ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 140 దేశాలకు చెందిన అందమైన మహిళలు తరలిరానున్నారు. పోటీలో పాల్గొనే కంటెస్టెంట్స్ మే 6,7 తేదీల్లో హైదరాబాద్‌కు చేరుకోనున్నారు. మిస్ వరల్డ్ పోటీల ప్రాముఖ్యతను చాటేందుకు ప్రస్తుత మిస్ వరల్డ్ క్రిస్టినా పిస్కోవాతో పాటు మిస్ ఇండియా 2023 విజేత నందిని గుప్తా ప్రచార కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారు.పోటీలు ప్రారంభం కావడానికి కేవలం 8 రోజులే సమయం ఉండటంతో, ఏర్పాట్లు వేగంగా జరుగు తున్నాయి. నగరంలో అంతర్జాతీయ స్థాయికి తగ్గట్టుగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ గ్రాండ్ ఈవెంట్‌ను విజయవం తంగా నిర్వహించడానికి నిర్వాహకులు అన్ని చర్యలు తీసుకుంటున్నారు. ప్రపంచంలోని అందమైన మహిళలందరూ ఒకే వేదికపై సందడి చేయనున్న ఈ పోటీలు హైదరాబాద్‌కు ప్రత్యేక గుర్తింపును తీసుక రానున్నాయి. ఈ అద్భుతమైన వేడుక కోసం నగర ప్రజలు ఎంతో ఆసక్తి గా ఎదురుచూస్తున్నారు

# పెండింగ్ సాధా బైనామా దరఖాస్తులకు భూ భారతి తో పరిష్కారం అవుతాయని జిల్లా కలెక్టర్ ఎం మను చౌదరి అన్నారు

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**




సోమవారం గజ్వేల్ పట్టణంలోని ఐఓసి లోని మీటింగ్ హాల్ లో గజ్వేల్ మండల రైతులు, ప్రజా ప్రతినిధులతో భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ తో కలిసి పాల్గొన్నారు.ముందుగా భూ భారతి చట్టం లోని వివిధ అంశాలను జిల్లా అదనపు కలెక్టర్ రైతులకు, ప్రజలకుపవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.భూ సమస్యలు ఎదుర్కున్న విషయాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం మేధావులు, ప్రజలు, ఇతలరులందరితో చర్చించి సలహాలు, సూచనలు స్వీకరించి 14 ఏప్రిల్ 2025 నాడు ఈ భూ భారతి చట్టం అమలులోకి తెచ్చింది. పెండింగ్ లో ఉన్న సాధా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక చేస్తుందని, దీని ద్వారా భూ ఆక్రమణలకు చెక్ పెట్టవచ్చని అన్నారు. భూ భారతి చట్టం పై అవగాహన కల్పించేలా కర పత్రాలను పంపిణీ చేశామని, ప్రజలు వీటిని గమనించాలని ఏమైనా సందేహాలు ఉంటే తీర్చడానికి అధికారులు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారని అన్నారు. భూ సమస్యలపై అధికారులు అందించిన ఆర్డర్ల పై భూ భారతి చట్టం ప్రకారం ఆప్పీల్ చేసుకునే అవకాశం ఉందని, రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయం పై కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయం పై భూమి ట్రిబ్యునల్ వద్ద అపీల్ చేసుకోవచ్చని, గతంలో ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని, నేడు ఆ అవసరం లేకుండా అప్పీల్ వ్యవస్థకు అవకాశం కల్పించిందని అన్నారు.

# అర్జీల పరిష్కారంలో స్పష్టతకు ప్రాధాన్యత

విజయవాడస్పష్టమైన సమాచారంతో పునరావృతం కాకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించేలా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టమ్ (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా సోమవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో కలెక్టర్ డా. జి. లక్ష్మీశ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి స్వీకరించిన అర్జీలకు సంబంధించి క్రింది స్థాయి అధికారులు సిబ్బంది నుండి స్పష్టమైన సమాచారం తీసుకుని అర్జీలు పునరావృతం కాకుండా సమస్యలను పరిష్కరించి అర్జిదారులను సంతృప్తి పరచడమే లక్ష్యంగా అధికారులు పని చేసి ప్రభుత్వ లక్ష్యం నేరవేర్చాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అన్నారు.

# గొర్లకి కావలికి వెళ్లిన కానిస్టేబుల్ పై కత్తులతో దాడి.?

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**

హయత్ నగర్ కొహెడలో గొర్లకి కావలి ఉన్న ఇద్దరిపై కత్తులతో దాడి చేసి 70 గొర్లను ఎత్తుకెళ్లిన దుండగులుకుషాయిగూడ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న నవీన్ అనే కానిస్టేబుల్‌కు కత్తి పోట్లు,తండ్రికి అనారోగ్యం కారణంగా గొర్రెల మందకాడికి కావలిగా వెళ్ళిన కానిస్టేబుల్ నవీన్.



# 12వ పీఆర్సీ చైర్మన్ ను తక్షణమే నియమించాలి

## యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు కె.సురేష్ కుమార్ డిమాండ్

**బద్వేలు ఉదయం ప్రతినిధి**




12 వ వేతన సవరణ సంఘానికి (పీఆర్సీ) తక్షణమే చైర్మన్ ను నియమించాలని యూటీఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షుడు కె.సురేష్ కుమార్ డిమాండ్ చేశారు. యుటిఎఫ్ భవన్ లో సోమవారం ఉదయం జరిగిన ఆ సంఘ జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తక్షణమే పీఆర్సీ కమిషన్ ను నియమిస్తామని, సకాలంలో డిఏలు ఇస్తామని, పెండింగ్ బకాయిలను చెల్లిస్తామని హామీలు గుప్పించి, తీరా అధికారంలోకి వచ్చాక హామీలను విస్మరించారని ఆరోపించారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తొమ్మిది మాసాలు పూర్తవుతున్నా ఇప్పటికీ 12వ పీఆర్సీ చైర్మన్ ను నియమించకపోవడం దారుణమన్నారు. 12వ పీఆర్సీ చైర్మన్ ను నియమించి, విధి విధానాలను రూపొందించి, సంఘాలతో చర్చలు జరిపి ఐఆర్ ప్రకటించి అమలు చేసేందుకు మరింత జాప్యం నెలకొనే పరిస్థితులు కనిపిస్తున్నాయని పేర్కొన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావలసిన మూడు డిఏలు ఇప్పటికీ చెల్లించలేదని, మరొక డీఏ జూలైకి రాబోతుందని, ఇప్పటికైనా డిఏ లను తక్షణం చెల్లించాలని కోరారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన ఆర్థిక బకాయిలను రోడ్ మ్యాప్ ప్రకటించి, పూర్తిస్థాయిలో చెల్లింపులు చేపట్టకుండా కేవలం 7500 కోట్లు మాత్రమే చెల్లించి, మిగతా 25 వేలకోట్ల బకాయిల చెల్లింపులపై స్పష్టత ఇవ్వకపోవడం తగదన్నారు. 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ అమలు చేయాలని, కేంద్ర ప్రభుత్వం 2017లో ఇచ్చిన మెమో 57ని ఇంత వరకు అమలు చేయకపోవడం పట్ల తీవ్ర ఉద్యోగ, ఉపాధ్యాయుల్లో వ్యతిరేకత నెలకొని ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం స్పందించకుంటే రాష్ట్రవ్యాప్తంగా యూటీఎఫ్ ఉద్యమ కార్యాచరణ తీసుకుంటుందని హెచ్చరించారు.

యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శులు బి.లక్ష్మీ రాజా, ఎన్.నవ కోటేశ్వరరావు లు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు విద్యారంగ వినాశకారి అయిన 117 జీవోను రద్దు చేస్తామని ప్రకటించిన కూటమి ప్రభుత్వం, జీవోను బేషరతుగా రద్దు చేయకుండా, ప్రత్యామ్నాయ విధానం పేరుతో కాలయాపన చేస్తున్నారన్నారు. మోడల్ ప్రైమరీ స్కూల్స్ ను ప్రవేశపెట్టే పేరుతో గ్రామీణ ప్రాంతాల్లోని ప్రాథమిక పాఠశాలలను మూసి వేస్తున్నారని ఆరోపించారు. విలీన విద్య పేరుతో ఊరి బడి దూరమైతే పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందన్నారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి గ్రామ పంచాయతీకి ఒక మోడల్ ప్రాథమిక పాఠశాలలను అన్ని హంగులతో ఏర్పాటు చేయాలని, మిగిలిన ప్రాథమికపాఠశాలలను యధాతథంగా కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు. 60 మంది విద్యార్థులు దాటిన ప్రాథమికోన్నత పాఠశాలలను హైస్కూళ్లుగా అప్ గ్రేడ్ చేసి, మిగిలిన యూపీ పాఠశాలను యధావిధిగా కొనసాగించాలని కోరారు. ఉన్నత పాఠశాలల్లో సమాంతర మీడియాలను కొనసాగిస్తూ ప్లస్ 2 పాఠశాలలను యథాతథంగా కొనసాగించాలన్నారు. ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్, జిపిఎస్ విధానాలను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు.

ఈ సమావేశంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు మాదన విజయ కుమార్, పాలెం మహేష్ బాబు, జిల్లా గౌరవ అధ్యక్షులు ఎన్.నాగార్జున రెడ్డి, జిల్లా సహాధ్యక్షులు వై.రవికుమార్, డి.సుజాత రాణి, జిల్లా ట్రెజరర్ కె.నరసింహారావు, జిల్లా కార్యదర్శులు సి.వి.రమణ, కె.చెన్నయ్య, సి.శ్రీనివాసులు, ఎస్.ఎజాస్ అహ్మద్, మురళీకృష్ణ, ప్రసన్న లక్ష్మి, ఎన్.చంద్ర ఓబుల్ రెడ్డి, ఎ.శ్రీనివాసులు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డి.రూతు ఆరోగ్య మేరి, డి.క్రిష్ణారెడ్డి, ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎం.ప్రభాకర్, ఐక్య ఉపాధ్యాయ పత్రిక జిల్లా ఇన్చార్జి జి.గోపీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# మే 4 నుండి బ్రహ్మంగారి ఆరాధన మహోత్సవాలు

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



బద్వేల్ కు కేవలం 35 కిలోమీటర్ల దూరంలో ఉన్న బ్రహ్మంగారిమఠంలో వెలసిన శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన మహోత్సవాలు మే 4వ తేదీ నుండి అంగరంగ వైభవంగా జరగబోతున్నాయి బ్రహ్మంగారి ఆరాధన మహోత్సవాల గురించి బ్రహ్మంగారిమఠం ఆలయ ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ తెలిపారు మే 8వ తేదీ వరకు స్వామివారి ఆరాధన మహోత్సవాలు జరుగుతాయి గతంలో కంటే ఈసారి జరగబోయే ఆరాధన మహోత్సవాలు వైభవంగా జరుగుతాయని ఆయన తెలిపారు ఆలయాన్ని ప్రస్తుతం అన్ని విధాలుగా అభివృద్ధి చేసినట్లు తెలిపారు భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా సౌకర్యాలు కల్పించినట్లు ఆయన తెలిపారు దూర ప్రాంతాల నుంచి బ్రహ్మంగారిమఠానికి బస్సులు ఉన్నట్లు చెప్పారు భక్తులందరూ బ్రహ్మంగారి ఆరాధన గురుపూజ మహోత్సవాలకు భారీ సంఖ్యలో రావాలని ఆయన కోరారు ఆలయ ప్రాంగణంలో చలువ పందిల్లు భోజనం వసతి ఏర్పాటు చేసినట్లు చెప్పారు కాగా మే 7 తేది బుధవారం జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి సజీవ సమాధి నిష్ట వహించిన పవిత్రమైన, రోజు అని ఆరోజు స్వామివారిని దర్శించుకోవాలని కోరారు అలాగే 8 తేదీ గురువారం స్వామివారి రథోత్సవం ఉంటుందని శంకర్ బాలాజీ తెలిపారు

# భూ భారతి చట్టం అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**

భూభారతి కొత్త ఆర్ఓఆర్ చట్టం ద్వారా పెండింగ్లో ఉన్న సాదా బైనామా దరఖాస్తులకు మోక్షం కలగనుందని, రైతుల భూ సమస్యలు పరిష్కారం కానున్నాయని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. సోమవారం వీణవంక మండలం చల్లూరులోని రైతువేదికలో నిర్వహించిన భూభారతి చట్టం అవగాహన సదస్సుకు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. భూ సమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టం 2025 రూపొందించిందని తెలిపారు. భూ భారతి చట్టం ప్రకారం సమస్యను సంబంధిత అధికారి ఎన్ని రోజులలో పరిష్కరించాలనే విషయమై స్పష్టమైన మార్గదర్శకాలు ఉన్నాయని తెలిపారు. అధికారి పరిష్కరించిన భూ సమస్యపై సంబంధిత అర్జీదారు సంతృప్తి చెందని పక్షంలో అప్పీలు వ్యవస్థను ఈ చట్టంలో పొందుపరిచారని తెలిపారు. కోర్టుకు వెళ్లే అవసరం లేకుండా జిల్లా స్థాయిలోనే భూ సమస్యలను పరిష్కరించుకునేందుకు రెవెన్యూ డివిజన్ అధికారికి, కలెక్టర్ కు అధికారాలు కల్పించారని తెలిపారు. గతంలో ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని, నేడు ఆ అవసరం లేకుండా అప్పీల్ వ్యవస్థకు అవకాశం కల్పించిందని అన్నారు. గతంలో తహసిల్దార్ స్థాయిలో పరిష్కారం అయ్యే చిన్న సమస్యలు కూడా కలెక్టర్ దగ్గరికి వచ్చేవని అన్నారు. వేల సంఖ్యలో దరఖాస్తులు ఉండడంవల్ల పరిష్కరించడంలో జాప్యం జరిగేదని తెలిపారు. భూభారతి ద్వారా కిందిస్థాయి అధికారులకు కూడా బాధ్యతలు అప్పగించారని, దీనివల్ల చిన్న సమస్యలు మండల స్థాయిలోనే త్వరితగతిన పరిష్కారం అవుతాయని తెలిపారు. భూ భారతి చట్టం ప్రకారం ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డులు తయారు చేసి, ప్రతి సంవత్సరం గ్రామాలలో రికార్డు డిస్ ప్లే చేయడం జరుగుతుందని అన్నారు. భూమికి భూదార్ సంఖ్య కేటాయింపునకు ప్రభుత్వం ప్రణాళిక చేస్తుందని, దీని ద్వారా భూ ఆక్రమణలు అరికట్టవచ్చని అన్నారు. ప్రస్తుతం ధరణి లో ఉన్న భూ రికార్డులు భూ భారతి చట్టంలో కొనసాగుతాయని తెలిపారు. ధరణిలో ఇప్పటికే దరఖాస్తు చేసిన వారి సమస్యలన్నీ త్వరలో పరిష్కరిస్తామని తెలిపారు. భూ హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు అర్హులైన వారు జిల్లాలో నూతన చట్టం అమల్లోకి వచ్చిన ఏడాదిలోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. భూ భారతిలో మ్యుటేషన్ దరఖాస్తుల పై తహసిల్దార్ 30 రోజుల్లోగా విచారణ చేపట్టి నిర్ణయం తీసుకుంటారని అన్నారు. పెండింగ్ లో ఉన్న సాధా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ ఒకే రోజు ఉంటాయని అన్నారు. కొనుగోలు, దానం, తనఖా, బదిలీ, భాగం పంపకాల ద్వారా భూమిపై హక్కులు సంక్రమిస్తే తహసిల్దార్ క్షేత్రస్థాయిలో విచారించి రిజిస్ట్రేషన్ చేసి హక్కుల రికార్డులు మార్పులు చేసి పట్టాదార్ పాస్ పుస్తకం జారీ చేస్తారని తెలిపారు. భూ భారతి చట్టం పై ఏమైనా సందేహాలు ఉంటే తీర్చడానికి అధికారులు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారని అన్నారు. దరఖాస్తుదారులకు అవసరమైన ఉచిత న్యాయ సలహాను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి రమేష బాబు, తహసిల్దార్ శ్రీనివాస్, వివిధ వర్గాల ప్రజలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# చిప్పగిరి లక్ష్మీనారాయణ కు నివాళులు



**ఉదయం న్యూస్**

ఆళ్లగడ్డ. ఆలూరు నియోజకవర్గం చిప్పగిరి లక్ష్మీనారాయణ గారు దారుణ హత్య కావడంతో నంద్యాల జిల్లా డీసీసీ లక్ష్మీ నరసింహ గారు చిప్పగిరి లక్ష్మీనారాయణ కు నివాళులు అర్పించడం జరిగింది. అలాగే ఆళ్లగడ్డ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బరుగొడ్ల హుస్సేన్ భాషా గారు అలాగే బాలు యాదవ్ బనగానపల్లె ఇంచార్జ్ అలాగే కాంగ్రెస్ పార్టీ స్టేట్ మైనార్టీ సెక్రటరీ శం సుల హక్ గారు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు చిప్పగిరి లక్ష్మీనారాయణ కుటుంబానికి అండగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పిసిసి అధ్యక్షురాలు షర్మిల గారు హామీ ఇవ్వడం జరిగింది. ఫోన్లో సంభాషణ లక్ష్మీనారాయణ భార్యతో మాట్లాడటం జరిగింది. అదేవిధంగా రఘువీరారెడ్డి సార్ గానీ సి డబ్ల్యూ సి వర్కింగ్ కమిటీ ఫోన్ లో మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు శ్రేయోభిలాషులు ప్రతి ఒక్కరు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# కరీంనగర్ బస్టాండ్‌లో పోలీస్ అవుట్‌పోస్ట్ ప్రారంభం నేరాల నియంత్రణకు చర్యలు

**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



వేసవి సెలవుల రద్దీని దృష్టిలో ఉంచుకుని కరీంనగర్ బస్టాండ్‌లో చోటుచేసుకునే దొంగతనాలు మరియు ఇతర నేరాలను అరికట్టేందుకు కరీంనగర్ కమిషనరేట్ పోలీసులు సోమవారం ఒక పోలీస్ అవుట్‌పోస్ట్‌ను ప్రారంభించింది. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఈ అవుట్‌పోస్ట్‌ను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ. బస్టాండ్‌లో ప్రయాణికులకు ఎదురయ్యే ఇబ్బందులను తొలగించడానికి, ముఖ్యంగా దొంగతనాల నియంత్రణకు ఈ అవుట్‌పోస్ట్ ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఇప్పటికే బస్టాండ్ ఆవరణలో ఉన్న 45 సీసీ కెమెరాలను కంట్రోల్ రూమ్‌కు అనుసంధానం చేశామని ఆయన తెలిపారు. భవిష్యత్తులో అవసరమైన ప్రాంతాల్లో మరో 15 సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులను కోరినట్లు వెల్లడించారు. ఈ పోలీస్ అవుట్‌పోస్ట్‌లో 24 గంటల పాటు పోలీసు అధికారులు మరియు సిబ్బంది అందుబాటులో ఉంటారని కమిషనర్ తెలిపారు. బస్టాండ్‌లో ప్రయాణికులకు ఏదైనా సమస్య ఎదురైతే వెంటనే ఈ అవుట్‌పోస్ట్‌ను సంప్రదించవచ్చని ఆయన సూచించారు. అంతేకాకుండా, జేబు దొంగల చిత్రాలను ప్రజలకు కనిపించేలా ప్రత్యేక బోర్డులపై ప్రదర్శిస్తామని ఆయన పేర్కొన్నారు. ఇటీవల కరీంనగర్ బస్టాండ్‌లో ప్రయాణికుల బ్యాగులు దొంగతనం చేస్తున్న వ్యక్తిని పోలీసులు పట్టుకున్నారని కమిషనర్ గుర్తు చేశారు. అతని వద్ద నుంచి 150 గ్రాముల బంగారం మరియు 10 లక్షల రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ప్రయాణికులు తమ లగేజీ పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీస్ కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఏసీపీ వెంకటస్వామి, కరీంనగర్ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బిల్లా కోటేశ్వర్, ఎస్సై రాజన్న, ఆర్టీసీ అధికారులు ఎస్ భూపతి రెడ్డి డిప్యూటీ రీజనల్ మేనేజర్, ఆపరేషన్స్, కరీంనగర్ రీజియన్, డిపో మేనేజర్‌లు విజయ మాధురి, శ్రీనివాస్, బస్టాండ్ ఏటీఎం జి సురేష్, కార్గో మేనేజర్ రామారావు మరియు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో పనిచేస్తున్న కార్మికుల ప్రయోజనాలను దెబ్బతీసే విధంగా యాజమాన్యం

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**




రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో పనిచేస్తున్న కార్మికుల ప్రయోజనాలను దెబ్బతీసే విధంగా యాజమాన్యం అమలు చేస్తున్న చట్టాలను కార్మికులంతా ప్రతిఘటించాలని నేషనల్ మజ్దూర్ యూనియన్ ఆళ్లగడ్డ డిపో సెక్రటరీ రాజశేఖర్ పేర్కొన్నారు. ఆళ్లగడ్డ ఆర్టీసీ డిపోలో గురువారం ఎన్ఎంయు కార్మిక సంఘ నాయకులు విధులు బహిష్కరించి రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నంద్యాల జిల్లా ఎన్ఎంయు వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి కార్మికుల ప్రయోజనాలు కాపాడే విధంగా రూపొందించిన 1/90 సర్కులర్ ను వెంటనే అమలు చేయాలని, కార్మికుల న్యాయమైన కోరికలు అమలు చేయాలని ఆయన సూచించారు. రిలే నిరాహార దీక్ష కార్యక్రమం లో ఎన్ఎంయు సంఘ నాయకులు కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంజూరు

**నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ...ఉదయం న్యూస్**



సీఎం సహాయక నిధి కింద సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంజూరు చేసిన సీఎం నారా చంద్రబాబునాయుడు గారు... బాధిత కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన టిడిపి సీనియర్ నాయకుడు భార్గవ్ రామ్ గారు ఈరోజు టిడిపి సీనియర్ నాయకుడు భార్గవ్ రామ్ గారి చేతుల మీదుగా ఆళ్లగడ్డ మండలం పెద్ద చింతకుంట్ల గ్రామంనికి చెందిన మిద్దె ఇస్మాయిల్ కు 1.40.000 ఆళ్లగడ్డ మండలం బాచిపల్లె గ్రామానికి చెందిన దేవమ్మకు 2.75.000 వేల రూపాయల చెక్కులను ఇవ్వడం జరిగింది సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు తీసుకున్న బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ భార్గవ్ రామ్ గారి దంపతులకు సీఎం నారా చంద్రబాబు నాయుడు గారికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది...

# ధనాపురం గ్రామంలో, కాలనీలో త్రాగునీరు పైప్ లైన్ వేసి డ్రైనేజ్ క్లీన్ చేయాలి. అలాగే బీసీ కాలనీలో కూడా డ్రైనేజ్ క్లీన్ చేయాలి

## డి.ఎస్.ఎఫ్ విద్యార్థి సంఘంగా సబ్ కలెక్టర్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.




**కర్నూలు జిల్లా (ఉదయం న్యూస్) సోమవారం**

డి.ఎస్.ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ధనాపురం ఉదయ్ బసప్ప మహానంది హరికృష్ణ మాట్లాడుతూ.... గ్రామంలో చాలా రోజుల నుంచి %బాజ% కాలనీ కు త్రాగునీరు పైప్ లైన్ వేయండి అంటే కూడా ఏమాత్రం పట్టించుకోలేదు...అలాగే డ్రైనేజ్ ఎక్కడికక్కడే నిండిపోయింది... కాలనీ వాసులు అనారోగ్యానికి గురవుతున్నటువంటి పరిస్థితి ఏర్పడింది... అలాగే గ్రామంలో డ్రైనేజీ ఎక్కడి ఒక్కడే నిండిపోయి ఉన్నాయి కానీ ఇంతవరకు డ్రైనేజీ క్లీన్ చేయడం లేదు కనీసం బ్రిచింగ్ పౌడర్ కూడా వేయడం లేదు....స్థానిక సర్పంచ్ గారికి గతంలో చెప్పడం జరిగింది సచివాలయ సిబ్బందికి చెప్పడం జరిగింది. గ్రామ సభలో చెప్పడం జరిగింది. ఇన్ని చెప్పినా కూడా కనీసం త్రాగునీరు గురించి డ్రైనేజీ గురించి కూడా ఏమాత్రం పట్టించుకోవడం లేదు సచివాలయం సిబ్బంది కూడా కేవలం సీటుకు మాత్రమే పరిమితం అవుతున్నారు. కనీసం గ్రామంలోకి వచ్చి ప్రజలకు తాగునీరు వస్తున్నాయా లేదా డ్రైనేజ్ క్లీన్ గా ఉందా లేదా...??? అని ఒక్కసారి కూడా అక్క విజిట్ చేయలేదు.. కాబట్టి ఇప్పటికైనా గ్రామ ప్రజలకు న్యాయం చేయాలని న్యాయం చేయాలని డి.ఎస్.ఎఫ్ విద్యార్థి సంఘంగా డిమాండ్ చేస్తూ వారు మాట్లాడడం జరిగింది...

# రక్తదానం చేయడం సామాజిక బాధ్యత

**రాయచోటి ,ఏప్రిల్ 28: (ఉదయం ప్రతినిధి)**

రక్తదానం చేయడం మనందరి సామాజిక బాధ్యత అని రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ సయ్యద్ మైనుద్దీన్ పేర్కొన్నారు. సోమవారం రాయచోటిలో వివిధ రకాల ముగ్గురు పేషెంట్ లకు రక్తదానం చేశారు. హెల్పింగ్ హాండ్స్ బ్లడ్ ఆర్గనైజషన్ ఆధ్వర్యంలో 24ఐ7 రక్తదాన సేవ కార్యక్రమాలు జరుగుతూనే ఉంటాయని డాక్టర్ సయ్యద్ మైనుద్దీన్ పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణం %ాచీ% కాలనీ కి చెందిన గర్భిణీ స్త్రీకి ఎం రక్తము అత్యవసరమని, టౌన్ బోస్ నగర్ ఏరియా కు చెందిన (ఎం) అలాగే డైయాలసిస్ పేషెంట్ కు (%ా%ం) రక్తం అవసరం గాక డాక్టర్స్ పేషెంట్ వారికి తెలియజేయగా వారు సొసైటీ చైర్మన్ వ్యవస్థాపకులు డాక్టర్ సయ్యద్ మైనుద్దీన్ గారిని సంప్రదించగా ఇర్ఫాన్, ఆఫ్ఫాన్, బాబ్జి ముగ్గరీ యువకుల చే శ్రీ దీప బ్లడ్ బ్యాంక్ నందు స్వచందముగా రక్తదానం చేయించారు. అదేవిధంగా సంస్థ చైర్మన్ డాక్టర్ సయ్యద్ మైనుద్దీన్ గారు మాట్లాడుతూ 18 ఏళ్ల నుంచి 55 ఏళ్లలోపు ఉన్న వ్యక్తులు అందరూ రక్తదానం చేయొచ్చని సూచించారు, రక్తదానం చేస్తే నీరసంగా ఉంటారనేది అపోహ మాత్రమేనని పేర్కొన్నారు. అత్యవసర సమయంలో రక్తదానం చేసిన యువకులుకు పేషెంట్ తరఫున సొసైటీ తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసారు.



# బిఆర్ఎస్ రజతోత్సవ సభ ఫెయిల్ అయింది

ఉదయం న్యూస్ వనపర్తి.



ఎంపీ పదవికి రాజీనామా చేసి ముక్కు నేలకు రాస్తా కేసీఆర్‌కు సంచలన సవాల్ చేసిన తెలంగాణ రాష్ట్ర ఎంపీల పోరం రాష్ట్ర కన్వీనర్, నాగర్కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి సంచలన సవాల్. హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి లో నిర్వహించిన బీఆర్ఎస్ రజతోత్సవ సభలో అధికార కాంగ్రెస్‌పై కేసీఆర్ చేసిన వ్యాఖ్యలకు నాగర్ కర్నూల్ ఎంపీ డా. మల్లు రవి ధీటుగా బదులిచ్చారు. సోమవారం నాడు ఢిల్లీలోని తెలంగాణ భవన్ లో ఆయన మీడియా తో మాట్లాడుతూ నిన్న జరిగిన బిఆర్ఎస్ రజతోత్సవ సభ ఫెయిల్ అయిందని, కేసీఆర్ మాట్లాడిన విధానం చూస్తేనే సభ ఫెయిల్ అయిందని అని అర్థమయిందన్నారు. కేసీఆర్ చెప్పిన మాటలకు ఎవరు కూడా రెస్పాన్స్ కాకపోవడం దీనికి నిదర్శమని,వాహనాలు పెట్టీ,డబ్బులు ఇవ్వడం వలన సమావేశానికి వచ్చారు తప్ప కేసీఆర్ కోసం రాలేదన్నారు.

కాంగ్రెస్ సీఎం గా రేవంత్ రెడ్డి ప్రమాణస్వీకారం చేసిన వెంటనే ప్రగతి భవన్ ముందు కంచె తీసేసి ప్రజాపాలనను మొదలు పెట్టారు. కానీ కేసీఆర్ తన పాలన ఆసాంతం నియంతృత్వ ధోరణితో ప్రవర్తించారని, సెక్రటేరియట్ కు రాకుండా ఫామ్ హౌస్ నుంచే పరిపాలన చేశారు. చీఫ్ సెక్రటరీ, డీజీపీ,ఇతర ఉన్నతాధికారులను సైతం ఫామ్ హౌస్, ప్రగతి భవన్ లకు పిలిపించాడు. మా ముఖ్యమంత్రి సొంత ఇంట్లోనే ఉంటూ నిరంతరం సెక్రటేరియట్ కు వస్తూ పాలన సాగిస్తున్నారు. మంత్రులు సైతం ఎల్లవేళలా సచివాలయంలో మంత్రులకు అందుబాటులో ఉంటున్నారు. మా ప్రభుత్వంలో ప్రజలు ఎలాంటి అడ్డంకులు లేకుండా సెక్రటేరియట్ వచ్చి తమ సమస్యలను పరిష్కరించకుంటున్నారని ఆయన అన్నారు. కేసీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం 2 లక్షల రుణమాఫీ చేయలేదని,రైతు బంధు ఇవ్వలేదని అన్నారు కానీ ప్రజలెవరూ దానికి రెస్పాన్ ఇవ్వలేదన్నారు.

అదే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పేదలకు ఇల్లు కట్టించే కార్యక్రమం చేపట్టామని,200 యూనిట్ల ఉచిత విద్యుత్ మా ప్రభుత్వం ఇస్తుందని అంతేకాకుండా 12,000రూపాయలు రైతు భరోసా ఇస్తున్నామని ఆయన అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని రకాల సంక్షేమ ఫథకాలు గడపగడపకు చేరుతున్నాయని, వాటితో ప్రజలకు సంతృప్తికరంగా ఉన్నారని తెలిపారు. కాళేశ్వరంకు లక్ష కోట్లు ఖర్చుపెట్టారు కానీ ప్రాజెక్టు కుంగి పోయిందని,లక్ష కోట్లు గోదావరిలో పోసి ప్రజా ధనాన్ని కేసీఆర్ వృధా చేశారన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పనులు 80 శాతం పూర్తి అయ్యాయని కేసీఆర్ చెప్పారు అయితే పాలమూరు రంగారెడ్డి పనులు 20 శాతం కూడా కేసీఆర్ ప్రభుత్వం చేయలేదని అలా చేసినట్లు నిరూపిస్తే నా పార్లమెంట్ స్థానానికి రాజీనామా చేసి ముక్కు నేలకు రాస్తానని ఆయన సవాల్ విసిరారు. కేసీఆర్ అన్నీ అబద్ధపు మాటలు చెప్పారని,తన పాలనలో నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు కేసీఆర్ అన్యాయం చేశారన్నారు. కేజీ టు పీజీ అన్నారు అందరికీ ఉద్యోగాలన్నారు కానీ కేసీఆర్ చేసింది ఏమీ లేదని ఆయన అన్నారు. కేసీఆర్ కుటుంబంలో కొడుకు వర్కింగ్ ప్రెసిడెంట్ ,గతంలో అల్లుడు మంత్రి,కూతురు ఎమ్మెల్సీ,ఇంకొకరు ఎంపీ ఇలా వారి కుటుంబానికి మాత్రమే ఉద్యోగాలొచ్చాయన్నారు. దేశం కోసం సర్వం త్యాగం చేసిన గాంధీ కుటుంబం గురిచి మాట్లాడే స్థాయి కేసీఆర్‌ది కాదన్నారు. కాంగ్రెస్ వల్లే కేసీఆర్ కుటుంబం ఈ స్థాయిలో ఉందని చెప్పారు. ఏఐసీసీ అగ్రనేత సోనియగాంధీ తెలంగాణ ఇవ్వటం వల్లనే కేసీఆర్ కుటుంబం నేడు కాస్ట్లీ కార్లలో తిరుగుతుందని ఆరోపించారు. కేసీఆర్ దరిద్రపు, దుష్టపాలన గురించి ప్రజలు మరిచిపోయారని అనుకున్నారేమో కానీ ఎప్పటికీ మర్చిపోరని డా.మల్లు రవి హెచ్చరించారు.

మూసి నదిని అనాదరిస్తూ హైదరాబాద్‌కు ముప్పుగా మార్చిన కేసీఆర్ ప్రభుత్వాన్ని తప్పుపడుతూ, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మూసి ప్రక్షాళన కోసం ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టిందని తెలిపారు. మూసి నది ప్రక్షాళన వల్ల ఉమ్మడి నల్గొండ,రంగారెడ్డి,హైదరాబాదు ప్రజలకు కాలుష్యం నుండి విముక్తి లభిస్తుంది అని తెలిపారు. హైడ్రాను ఏర్పాటు చేసింది కూడా ప్రకృతి వైపరీత్యాలు సంభవించినపుడు నగర ప్రజలు ఇబ్బంది పడకూడదు అనే ఉన్నత లక్ష్యం తో అని ఆయన అన్నారు. కేసీఆర్ లో అహంకారం ఏమాత్రం తగ్గలేదని అసెంబ్లీ సమావేశాల పట్ల కూడా లెక్కలేకుండా మాట్లాడుతున్నారు. నిన్నటి బీఆర్ఎస్ సభలో కేసీఆర్ తప్ప ఇంకెవ్వరూ వేదికమీద మాట్లాడలేదు. ఇతరులెవరికీ మాట్లాడే అవకాశం ఇవ్వలేదా లేక వారెవరికీ ఆ సామర్థ్యం లేదా అని అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు కూడా ఎవరి మాట వినలేదు, ఇప్పుడు కూడా వినే స్థితిలో లేరు, అంటూ డా. మల్లు రవి కేసీఆర్‌పై ఘాటు విమర్శలు గుప్పించారు.

# మునిసిపాలిటీ అభివృద్ధి పనులకు 10 కోట్లు



ఉదయం న్యూస్ వనపర్తి.

వనపర్తి మున్సిపాలిటీ అభివృద్ధిలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే తూడి మేఘ రెడ్డి ప్రత్యేక చొరవతో మునిసిపాలిటీ అభివృద్ధి పనులకు 10 కోట్లు రావడం జరిగింది. అందులో భాగంగా ఈరోజు బండార్ నగర్ ఈ సేవ దగ్గర సిసి రోడ్డు పనులను వనపర్తి జిల్లా డిసిసిబి శ్రీ చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి సిసి రోడ్ల పనులను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వనపర్తి అసెంబ్లీ సమన్వయకర్త లక్కాకుల సతీష్ వనపర్తి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చీర్లచందర్ వనపర్తి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ సూరి ఆర్టిఏ %ఎవఎవతీ%జహంగీర్ మాజీ కౌన్సిలర్స్ జిజె శ్రీను , బి వెంకటేష్ ఎల్ఐసి కృష్ణ రవి యాదవ్ ,నక్క రాములు వినోద్ కుమార్ చుక్క రాజు వనపర్తి పట్టణ ఓబిసి అధ్యక్షులు బొంబాయి మన్నెకొండ వనపర్తి పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు గంధం కృష్ణ బాబు వనపర్తి పట్టణ కాంగ్రెస్ నాయకులు నందిమల్ల చంద్రమౌళి రంజిత్ కుమార్ మహమ్మద్ ఇర్ఫాన్ వనపర్తి యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ ఆదర్శ బాబు మరియు కాంగ్రెస్ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది, ఈ సందర్భంగా డిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ వనపర్తికి ఈ యొక్క నిధులు తెచ్చిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘ రెడ్డి కి ప్రత్యేకమైన అభినందనలు తెలియజేయడం జరిగింది మరియు సంబంధించిన కాంట్రాక్టర్ కి పనులు నాణ్యవంతంగా మరియు వేగవంతంగా చేయవలసిందిగా సూచించారు.

# మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి



రాయచోటి, ఏప్రిల్ 28:(ఉదయం ప్రతినిధి)

ప్రభుత్వ అందిస్తున్న ప్రోత్సాహకాలను శిక్షణ నైపుణ్యాలను సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించాలని రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ మహిళ నాయకురాలు, రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సతీమణి హరితమ్మ సూచించారు. సోమవారం రా యచోటి నియోజకవర్గంలోని గాలివీడు మండలంలో బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ వారి సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా హరితమ్మ మాట్లాడుతూమహిళలు కేవలం భర్త సంపాదన పైనే ఆధారపడకుండా టైలరింగ్ నేర్చుకుని తద్వారా వచ్చే సంపాదనతో ప్రతి కుటుంబం ఆర్థికాభివృద్ధి సాధించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల పేరుతో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని మహిళలందరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలన్నారు. గాలివీడు పట్టణంలో మహిళలకు ఉచిత టైలరింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం ఎంతో శుభపరిణామమని ప్రతి మహిళ టైలరింగ్ లో మంచి నైపుణ్యం పొందాలన్నారు. మహిళలు తలుచుకుంటే సాధించే సాధించని పని అంటూ ఏదీ లేదని కుటుంబంతో పాటు వారి గ్రామాన్ని కూడా ఆర్థిక అభివృద్ధి సాధించేందుకు మహిళలు తోడ్పాటు అందిస్తారని పేర్కొన్నారు. ఇందుకు ఉదాహరణగా మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన డ్వాక్రా సంఘాలు ఇందుకు నిదర్శనమని వివరించారు. కేవలం వందల రూపాయలతో ప్రారంభమైన ఈ డ్వాక్రా సంఘాలు మహిళల కష్ట ఫలితానికి ప్రస్తుతం లక్షల లో డ్వాక్రా సంఘాలు టర్నోవర్ చేస్తున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా హరితమ్మ గారిని మహిళలు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గాలివీడు ఎంపీడీవో, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పల్నాడు మ్యారేజ్ బ్యూరోస్ అసోసియేషన్ సర్వ సభ్య సమావేశం



పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, ఏప్రిల్ 27

ఆదివారము అమావాస్య రోజున పిడుగురాళ్ల లోని జానపాడు రోడ్డు రైల్వే గేటు వద్ద గల శ్రీ సత్య సాయి కల్యాణ మండపం లొ పల్నాడు మ్యారేజ్ బ్యూరోస్ అసోసియేషన్ సర్వ సభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశం లొ పలువురు సభ్యులు మాట్లాడుతూ, గతంలో ఎన్నుకున్న అధ్యక్షులు మరణించిన కారణంగా ఆ స్థానాన్ని భర్తి చేస్తూ కమిటీ లొ కూడా మార్పులు చేయాలని కోరడం తో గత కమిటీ లొ ఉపాధ్యక్షులు గా ఉన్న మేడగం చౌటి రెడ్డి ని అధ్యక్షులు గాను సయ్యద్ సైదా ను ఉపాధ్యక్షులు గాను కటారు శివయ్య ను కార్యదర్శి గా కొనసాగిస్తూ, కడియం సాయిబాబు ను సహాయ కార్యదర్శి గా మారుస్తూ కోశాది కారిగా బండి వేంకటరెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అనంతరం పలు ప్రజా సంఘాల నాయకత్వ అనుభవం కలిగిన అక్కినపల్లి బాలయ్య పాల్గొని సభను ఉద్దేశించి మాట్లాడుతూ ఏ సంఘమైన అభివృద్ధి పదంలో నడవాలంటే క్రమశిక్షణ, నమ్మకం, సంయమనం లాంటి పద్ధతులను పాటించాలన్నారు. అంతే కాకుండా నా పరిశీలనలో అసోసియేషన్ విధి విదానాలలో మార్పులు చేసుకోవలసిన అవసరం ఉందని ఈ మార్పుల ద్వారానే ఐకమత్యం పెరుగుతుందని ఐకమత్యం ద్వారా మంచి ఫలితాలను సాధించవచ్చని తెలియజేస్తూ ఎన్నికైన కమిటీ ని అభినందించారు. ఈ కార్యక్రమములో పలువురు వివాహ సంబంధ మధ్యవర్థులు పాల్గొని సభను జయప్రదం చేశారు.

# అంచనాలకు మించి బీఆర్ఎస్ సభ విజయవంతం

ఉదయం న్యూస్ వనపర్తి.



కాంగ్రెస్ 17 నెలల పాలనా వైఫల్యాలు, అబద్ధపు హామీలు, దౌర్జన్యాలకు చెంపపెట్టు ఈ సభ 17 నెలలలో తెలంగాణను అన్ని రంగాల్లో ఆగం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కేసీఆర్ ప్రశ్నించారు అంశాలవారీగా వాటికి సమాధానం చెప్పలేని మంత్రులు కారుకూతలు కూస్తున్నారు .. దానిని వారి విజ్ఞతకే వదిలేస్తున్నాం. రజతోత్సవ సభతో యావత్ తెలంగాణ కేసీఆర్ వెన్నంటి ఉందని ప్రజలు రుజువు చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారం గుప్పిట్లో పెట్టుకుని సభ సజావుగా సాగకుండా, ప్రజలు సభకు రాకుండా ఎన్ని అడ్డంకులు సృష్టించినా జనసునామీ ముందు వారి ఆటలు సాగలేదు. మండుటెండలను లెక్కచేయకుండా లక్షలాదిగా తరలివచ్చిన తెలంగాణ ప్రజలకు, ఉమ్మడి పాలమూరు ప్రజలకు, వనపర్తి నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు వరంగల్ ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేసిన ప్రజలకు, కార్యకర్తలు, నేతలు, అభిమానులు అందరికీ ఒక ప్రకటనలో ధన్యవాదాలు తెలిపిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

# సమీకృత మార్కెట్ నిర్మాణం పూర్తి చేయాలని కలెక్టర్ కు వినతిపత్రం



వెనుకబడిన కులాల సమాఖ్య ఆధ్వర్యంలో ప్రజావాణిలో వనపర్ జిల్లా కలెక్టర్ కు వనపర్తి పట్టణంలోని పాతకోట లో అసంపూర్తిగా ఉన్న సమీకృత మార్కెట్ నిర్మాణం పూర్తి చేయాలని సత్వరమే నిధులు కేటాయించి మిగిలిన పని పూర్తి చేయడం వల్ల బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ పేద ప్రజలు చిరు వ్యాపారులు ఈ మార్కెట్ వల్ల లబ్ధి పొందే అవకాశం ఉంది అంతే కాకుండా వనపర్తి పాత బజార్ గాంధీ చౌక్ ప్రజలకు ఈ మార్కెట్ నిర్మాణం వల్ల కూరగాయలు చేపలు మాంసం ఆహార సరుకులు సరసమైన ధరలకు అందే అవకాశం ఉంటుంది అంతేకాకుండా ఈ కూరగాయల మార్కెట్లో పక్కన గల ప్రజలకు కూడా సౌకర్య వంతంగా ఉంటుంది. ప్రస్తుతం నిర్మించిన సమీకృత మార్కెట్ నిరుపయోగంగా ఉండటం వల్ల మిగతా పని పూర్తి కాకపోవడం వల్ల యువకులు పాదకద్రవ్యాలు గుట్కాలు గంజాయి సిగరెట్ పొగ తాగడం వాటి దురలవాట్లతో అసాంఘిక చర్యలకు పాల్పడుతున్నారు ఈ నిర్మాణం సత్వరమే పూర్తి చేయాలి . నిర్మాణం పూర్తి కాకపోవడం వల్ల, పాడుపడ్డ పరిస్థితుల వల్ల చెత్తాచెదారం పెరిగిపోయి కంపచెట్లు మలిచి పాములు తేళ్లు పందికొక్కులు పెరిగిపోయి పరిసర ప్రాంత ప్రజలకు ఇబ్బంది కలుగుతుంది. కోట్ల రూపాయలు వెచ్చించి అసంపూర్తిగా నిర్మాణం చేయడం వల్ల ప్రజాధనం దుర్వినియోగం అవుతుంది . ఇప్పుడు చేపట్టబోయే నిర్మాణంలో టాయిలెట్ సౌకర్యము పరిశుభ్రమైన శానిటేషన్ రవాణా కోసం వచ్చే ఆటోలు బొలెరోలకు రోడ్డు సౌకర్యము కల్పించాలని కలెక్టర్ గారికి %దీజఖీ% రాష్ట్ర అధ్యక్షులు నాగనమోని చెన్న రాములు ముదిరాజ్ నాయకత్వములో వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు అమడబాకుల రామన్ గౌడ్ మాజీ ఎంపిటిసి, ఏర్పుల తిరుపతి యాదవ్.

# 9ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీలి రావుల గిరిధర్ ఐపీఎస్



ఉదయం న్యూస్ వనపర్తి. వనపర్తి జిల్లా

వనపర్తి ఏప్రిల్ -28. సోమవారం రోజు వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ . రావుల గిరిధ ఐపిఎస్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలుసూచనలు చేయడమైనది.

సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 09 మంది ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల యొక్క ఎస్సైలకు మరియు సిఐలకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని మరియు పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా ఎస్పీ తెలియజేశారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నామని తెలియజేశారు.

ఈ రోజు ప్రజావాణిలో మొత్తం 09 ఫిర్యాదులు
02,భూ ఫిర్యాదులు 02, పరస్పర గొడవల ఫిర్యాదులు
05- భార్య భర్తలు ఫిర్యాదు లు ఉన్నాయి

# కవులు సామాజిక చైతన్యపు రచనలు చేయాలి జిల్లా ఎస్పీ: రావుల గిరిధర్ ఐపీఎస్

ఉదయం న్యూస్ వనపర్తి.



కవులు సమాజాన్ని చైతన్య పరిచే రచనలు చేయాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ అన్నార. సోమవారం రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో వనపర్తికి చెందిన ప్రముఖ పద్య కవి ఆకుల శివరాజలింగం రచించిన కొన్ని పుస్తకాలు జిల్లా ఎస్పీ శ్రీ రావుల గిరిధర్ ఐపీఎస్ చదివి పరవశించి ఆనందంతో కవి ని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... సాహిత్యం సమాజ హితాన్ని కోరుతుంది కాబట్టి కవులు సమాజాన్ని చైతన్య పరిచే రచనలు చేయాలని కోరారు. ఆకుల శివరాజలింగం దాదాపు మూడున్నరు దశాబ్దాలపాటు హిందీ భాషోపాధ్యాయులుగా పనిచేశారని తన విశ్రాంత సమయంలో అటు విద్యార్థులకు ఉపయోగపడే రచనలే గాక తెలుగు సాహిత్యంలోని వివిధ ప్రక్రియలలో చక్కటి రచనలు చేశారని కొనియాడారు. సంగీతంలోను మంచి ప్రవేశమున్న ఆయన పలు భజన కీర్తనలు,హరికథలు రాసి తెలంగాణ వాగ్గేయకారుడుగా బెంగుళూరు తెలుగు సంఘం వారిచే అవార్డ్ ను అందుకున్నారని తెలిపారు. ఆకుల శివరాజలింగంను స్ఫూర్తిగా తీసుకొని వర్తమాన కవులు రచనలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్, ఉమామహేశ్వర భజన మండలి సభ్యులు, టి, వెంకట్ రాములు, వై, నగేష్ యాదవ్, నరేష్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికను వేగవంతం చేయాలి: జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్



మానకొండూరు మండల కేంద్రంలో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. అర్జీదారు దరఖాస్తును, ఫీల్డ్ సిబ్బంది వెరిఫికేషన్ ఫారాన్ని పరిశీలించారు. లబ్ధిదారుల ఎంపికకు సంబంధించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో పొరపాట్లు ఉండడానికి వీలులేదని, వచ్చిన దరఖాస్తులలో అత్యంత నిరుపేదలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. లబ్ధిదారుల జాబితా సిద్ధం చేసి ఇందిరమ్మ కమిటీలతో సమావేశం నిర్వహించాలని అన్నారు. కమిటీ ఆమోదించిన లబ్ధిదారులకు ఇండ్ల నిర్మాణానికి ముందుగా ఎంపీడీవో, ప్రత్యేక అధికారి, పంచాయతీ కార్యదర్శి సంయుక్తంగా మరోసారి ఫీల్డ్ వెరిఫికేషన్ చేయాలని తెలిపారు. అనర్హులు ఉంటే జాబితా నుండి తొలగించాలని అన్నారు. ఎంపిక ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. కలెక్టర్ తహసిల్దార్ రాజేశ్వరి, ఎం.పి.డిఓ, పంచాయతీ కార్యదర్శి రేవంత్ ఉన్నారు.

# ప్రతిభ విద్యార్థుల కు ఎమ్మెల్యే సన్మానం

ఉదయం ప్రతినిధి శ్రీకాళహస్తి ఏప్రిల్ 28



తొట్టంబేడు మండలం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 100% ఫలితాలు సాధించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బోనుపల్లి ప్రధానోపాధ్యాయులు, మండల స్థాయిలో తెలుగు మీడియం లో ప్రథమ స్థానం పొందిన విద్యార్థులు వై లెనిన 550/600 పి. యువ రాజు 550/660 లను శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఆర్డీఓ భానుప్రకాష్ రెడ్డి శాలువా తో సత్కరించి ప్రశంసా పత్రాలు తో సన్మానించారు.. ఈ కార్యక్రమంలో బోనుపల్లి ఉన్నత పాఠశాల తరపున ప్రధానోపాధ్యాయులు పి మనోహర్ రెడ్డి, ఇంగ్లీష్ ఉపాధ్యాయులు సి. హేమంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు




## ధోనీ ఎప్పుడూ వేలంలో పాల్గొనలేదు: సురేశ్ రైనా

ఐపీఎల్ 2025 సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ ప్లేఆఫ్స్‌కు వెళ్లడం దాదాపు కష్టమే. తొమ్మిది మ్యాచుల్లో కేవలం రెండే విజయాలు సాధించిన సీఎస్కే.. మిగిలిన ఐదు గెలిచినా నాకౌట్‌కు వెళ్తుందని చెప్పడం కష్టమే. అయితే, ఇతర జట్ల అవకాశాలను ఎలా ప్రభావితం చేస్తుందనేదే ఇక్కడ ఆసక్తికర అంశం. మెగా వేలం సందర్భంగా సరైన ఆటగాళ్లను ఎంపిక చేసుకోవడంలో సీఎస్కే వెనకబడిందని మాజీ క్రికెటర్ సురేశ్ రైనా వ్యాఖ్యానించాడు. ధోనీ ఉన్నా.. మిగతా క్రికెటర్లు రాణిస్తేనే విజయం వరిస్తుందని పేర్కొన్నాడు. అయితే, ధోనీ ఎప్పుడూ వేలంలో పాల్గొనేవాడు కాదని గుర్తు చేశాడు.

"కాశీ సర్‌కు అడ్మినిస్ట్రేషన్‌కు 30ఏళ్లకుపైగా అనుభవం ఉంది. రూపా మేడమ్‌కు క్రికెట్ వ్యవహారాలు, ఆటగాళ్లను ఎలా కొనుగోలు చేయాలి, గ్రూప్‌ను ఎలా నిర్వహించాలనే విషయాలపై పట్టు ఉంది. అయితే, ఈసారి మాత్రం సరైన ఎంపికలు చేసినట్లు అనిపించలేదు. ఇది ప్రతిఒక్కరి భావన. ధోనీ ఉన్నా కూడా ఇలా ఎందుకు జరిగిందని కొందరు అడుగుతారు. నిజాయతీగా చెప్పాలంటే.. నేను ఎప్పుడూ వేలం ప్రక్రియకు హాజరుకాలేదు. అలాంటి చర్చల్లో భాగం కాలేదు. నేనెప్పుడైనా సరే రిటైన్ చేసుకున్న ప్లేయర్ల గురించే మాట్లాడేవాడిని. ధోనీ కూడా తన నిర్ణయం ఏంటో చెప్పేవాడు. అంతేకానీ, వేలంలో ఎప్పుడూ భాగం కాలేదు. కోర్ గ్రూప్‌లోని సభ్యులే ఆక్షన్‌లో పాల్గొంటారు. ధోనీ ఇలాంటి వేలానికి హాజరుకాడు. ఓ నలుగైదుగురు పేర్లను మాత్రమే సూచిస్తాడు. ఎవరిని రిటైన్ చేసుకోవాలో చెబుతాడు. 43 ఏళ్ల వయసులో అన్‌క్యాప్డ్ ప్లేయర్‌గా బరిలోకి దిగిన ధోనీ కష్టపడుతుంటే.. మిగతా పది మంది ఏం చేస్తున్నట్లు? అందులో కొందరికి రూ.18 కోట్లు, రూ.17 కోట్లు, రూ.12 కోట్లు దక్కాయి. మేనేజ్‌మెంట్ నమ్మి అవకాశం ఇచ్చినప్పుడు సద్వినియోగం చేసుకోవాలి. కానీ, ప్రతిసారీ అదే తప్పులతో విఫలం కావడం చూస్తున్నాం" అని రైనా వ్యాఖ్యానించాడు.


## పాక్‌తో క్రికెట్ సంబంధాలన్నింటినీ తెంచుకోవాలి: సౌరభ్ గంగూలీ



2008 తర్వాత పాకిస్థాన్‌కు టీమ్ఇండియా వెళ్లని సంగతి తెలిసిందే. చివరిసారిగా 2012 - 13లో భారత్ వేదికగా ఇరు జట్ల మధ్య ద్వైపాక్షిక సిరీస్ జరిగింది. అప్పట్నుంచి కేవలం తటస్థ వేదికల్లోనే తలపడుతూ వస్తున్నాయి. ఇప్పుడు పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడి అనంతరం పాకిస్థాన్‌తో క్రికెట్ ఆడొద్దనే డిమాండ్లు వస్తున్నాయి. ఈ వ్యాఖ్యలకు భారత మాజీ క్రికెటర్ సౌరభ్ గంగూలీ మద్దతు తెలిపాడు. ఇక నుంచి పాక్‌తో ఎలాంటి క్రికెట్ ఆడొద్దని బీసీసీఐకి విజ్ఞప్తి చేశాడు.

"వందశాతం అంగీకరిస్తా. పాకిస్థాన్‌తో క్రికెట్ సంబంధాలను తెంచుకోవాలి. అది జరిగి తీరాలి. తప్పకుండా కఠిన చర్యలు తీసుకోవాలి. ప్రతి సంవత్సరం ఇలాంటి ఘటనలు జరుగుతూనే ఉండటం తమాషా కాదు. ఉగ్రవాదాన్ని ఏమాత్రం సహించకూడదు" అని గంగూలీ వ్యాఖ్యానించాడు. ...

## సాబ్లేకు పదమూడో స్థానం




షామెన్ (చైనా): షామెన్ డైమండ్ లీగ్ అథ్లెటిక్స్ మీట్‌లో భారత స్టార్ అవినాశ్ సాబ్లే నిరాశపరిచాడు. పురుషుల 3 వేల మీటర్ల స్టీపుల్‌చేజ్‌లో అతడు 13వ స్థానంలో నిలిచాడు. శనివారం జరిగిన రేసులో సాబ్లే 8 నిమిషాల 22.59 సెకన్లలో లక్ష్యాన్ని చేరాడు. ఇదే రేసులో ఒలింపిక్ ఛాంపియన్ సౌఫిన్ బక్కాలి (మొరాకో)కు షాక్ తగిలింది. ఇథియోపియా రన్నర్ శామ్యూల్ ఫిరెవూ (8 నిమిషాల 5.61 సెకన్లు) స్వర్ణాన్ని ఎగరేసుకుపోయాడు. సౌఫిన్ (8 నిమిషాల 6.66 సె) రజతంతో సరిపెట్టుకున్నాడు. సిమోన్ కిప్రాప్ (కెన్యా, 8 నిమిషాల 7.12 సె) కాంస్యం దక్కించుకున్నాడు. 2024 పారిస్ ఒలింపిక్స్‌లో పదకొండో స్థానంలో నిలిచిన సాబ్లే.. ఇప్పటికే ఈ ఏడాది సెప్టెంబర్‌లో టోక్యో వేదికగా జరిగే ప్రపంచ ఛాంపియన్‌షిప్‌కు అర్హత సాధించాడు.

## వార్‌హోమ్ రికార్డు

నార్వే అథ్లెట్ కార్‌స్టెన్ వార్‌హోమ్ అనధికారిక ప్రపంచ రికార్డు సృష్టించాడు. పురుషుల 300 మీటర్ల హర్డిల్స్‌లో అతడు 33.05 సెకన్లలో లక్ష్యాన్ని చేరి అగ్రస్థానంలో నిలిచాడు. ఈ క్రమంలో 2021లో ఓస్లోలో తానే నెలకొల్పిన రికార్డు (33.26 సెకన్లు)ను అధిగమించాడు. 300 మీటర్ల హర్డిల్స్ ఒలింపిక్ ఈవెంట్ కాకపోవడంతో ఇది అనధికారిక రికార్డుగా మిగలనుంది. త్వరలోనే ఈ ఈవెంట్‌ను ఒలింపిక్స్‌లో చేర్చే అవకాశాలున్నాయి. 400 మీటర్ల హర్డిల్స్‌లో ప్రపంచ రికార్డు వార్‌హోమ్ పేరిటే ఉంది.

## భారత మహిళల హాకీ జట్టు ఓటమి

పెర్త్: ఆస్ట్రేలియా పర్యటనను భారత మహిళల హాకీ జట్టు ఓటమితో ఆరంభించింది. తొలి మ్యాచ్‌లో శనివారం 3-5తో ఆస్ట్రేలియా 'ఎ' జట్టు చేతిలో పరాజయంపాలైంది. పెర్త్ హాకీ స్టేడియంలో జరిగిన పోరులో భారత్ తరఫున మహిమ టెటె (27వ), నవ్‌నీత్ కౌర్ (45వ), లాల్రెమ్‌సియామి (50వ) తలో గోల్ కొట్టారు. ఆస్ట్రేలియా 'ఎ' జట్టులో నీసా ఫ్లిన్ (3వ), ఒలీవియా (9వ), రూబీ హారిస్ (11వ), టాటుమ్ స్టివార్ట్ (21వ), కేంద్రా ఫిట్‌ప్యాట్రిక్ (44వ) స్కోర్ చేశారు. ఓ దశలో 0-4తో వెనుకబడ్డ భారత్.. ఆ తర్వాత కాస్త పుంజుకుంది. ఆదివారం భారత్ మళ్లీ ఆస్ట్రేలియా 'ఎ' తో తలపడుతుంది.

# వరుణుడి ఖాతాలో ఓ మ్యాచ్





## కోల్‌కతా - పంజాబ్ పోరు రద్దు

## రెండు జట్లకు చెరో పాయింట్

కోల్‌కతా : కోల్‌కతా, పంజాబ్ మధ్య శనివారం ఈడెన్ గార్డెన్స్‌లో జరగాల్సిన మ్యాచ్ వర్షం కారణంగా తుడిచిపెట్టుకుపోయింది. ప్రభ్‌సిమ్రన్ సింగ్ (83బీ 49 బంతుల్లో 6ఐ4, 6ఐ6), ప్రియాంశ్ ఆర్య (69బీ 35 బంతుల్లో 8ఐ4, 4ఐ6) చెలరేగడంతో మొదట పంజాబ్ 4 వికెట్ల నష్టానికి 201 పరుగులు చేసింది. వైభవ్ రెండు వికెట్లు పడగొట్టాడు. ఛేదనలో కోల్‌కతా ఒక ఓవర్లో 7/0తో ఉన్నప్పుడు వర్షం మొదలైంది. భారీ గాలులకు మైదానంలో కవర్లను ఏర్పాటు చేయడం కూడా కష్టసాధ్యమైంది. వర్షం ఎంతకీ తగ్గకపోవడంతో ఆట తిరిగి సాధ్యం కాలేదు. పంజాబ్ 11 పాయింట్లతో ప్రస్తుతం నాలుగో స్థానంలో ఉంది. కేకేఆర్ 7 పాయింట్లతో ఏడో స్థానంలో నిలిచింది. ప్లేఆఫ్స్ స్థానాలను నిర్ణయించడంలో ఈ మ్యాచ్ రద్దు ప్రభావం ఎలా ఉంటుందో చూడాలి.

ప్రభ్‌సిమ్రన్, ప్రియాంశ్ ధనాధన్: పంజాబ్ ఇన్నింగ్స్‌లో ఓపెనర్ ప్రియాంశ్ ఆర్య, ప్రభ్‌సిమ్రన్ సింగ్ అదరగొట్టారు. వీళ్లిద్దరి మెరుపు అర్ధశతకాలే ఆ జట్టుకు మంచి స్కోరును అందించాయి. అయితే ఆఖర్లో పుంజుకున్న కోల్‌కతా.. పంజాబ్ ఇంకా పెద్ద స్కోరు చేయకుండా అడ్డుకోగలిగింది. టాస్ గెలిచి పంజాబ్ బ్యాటింగ్ ఎంచుకోగా.. చెన్నైపై శతకం బాదిన ప్రియాంశ్ సూపర్ ఫామ్‌ను కొనసాగిస్తూ మరోసారి అదరగొట్టాడు. పవర్ ప్లే ముగిసే సరికి స్కోరు 56/0. ఇన్నింగ్స్ తొలి ఓవర్లో రెండు బౌండరీలు బాదిన ప్రియాంశ్..ఆ తర్వాత కూడా చక్కని షాట్లతో అలరించాడు. మరో ఓపెనర్ ప్రభ్‌సిమ్రన్ రెండు సిక్స్‌లు కొట్టినప్పటికీ.. దూకుడు మాత్రం ప్రియాంశ్‌దే. పవర్‌ప్లే తర్వాత ప్రభ్‌సిమ్రన్ ఇంకా ఎక్కువగా సింగిల్స్‌కే పరిమితమయ్యాడు. ఎదుర్కొన్న తొలి 30 బంతుల్లో అతడు చేసింది 33 పరుగులే. ప్రియాంశ్ కూడా కాస్త తగ్గడంతో స్కోరు వేగం తగ్గింది. 9 ఓవర్లలో పంజాబ్ 74/0. కానీ ప్రియాంశ్ ఒక్కసారిగా చెలరేగిపోయాడు. ఎడాపెడా బౌండరీలతో స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. హర్షిత్ రాణా బౌలింగ్ (10వ ఓవర్)లో వరుసగా 4, 6, 4 కొట్టాడు. అతడు ఓ సిక్స్.. ప్రభ్‌సిమ్రన్ రెండు సిక్స్‌లు బాదడంతో 11వ ఓవర్లో నరైన్ 22 పరుగులు సమర్పించుకున్నాడు. 12వ ఓవర్లో రసెల్ బౌలింగ్‌లో సిక్స్ కొట్టిన ప్రియాంశ్.. ఆ తర్వాతి బంతికే వెనుదిరగడంతో 120 పరుగుల తొలి వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. కానీ కోల్‌కతాకు ఉపశమనం లేదు. ప్రభ్‌సిమ్రన్ రెచ్చిపోయాడు. సకారియా బౌలింగ్‌లో వరుసగా 4, 4, 6 దంచేసిన అతడు.. మూడు ఫోర్లు, సిక్స్‌తో వరుణ్ చక్రవర్తినీ శిక్షించాడు. 14 ఓవర్లలో 158/1తో పంజాబ్ తిరుగులేని స్థితిలో నిలిచింది. 220 దాటేలా కనిపించింది. కానీ తర్వాతి ఓవర్లో వైభవ్ మూడు పరుగులే ఇచ్చి.. జోరుమీదున్న ప్రభ్‌సిమ్రన్ ఔట్ చేయడంతో మ్యాచ్‌లో కోల్‌కతా పుంజుకుంది. శ్రేయస్ అయ్యర్ (25 నాటౌట్‌బీ 16 బంతుల్లో 1ఐ4, 1ఐ6) క్రీజులో ఉన్నా.. రెండు వికెట్లను కోల్పోయిన పంజాబ్, ఆఖరి 5 ఓవర్లలో 40 పరుగులే చేయగలిగింది. మ్యాక్స్‌వెల్ (7) మరోసారి విఫలమయ్యాడు.



## అమ్మాయిల జోరు కొనసాగేనా!

### నేడే లంకతో పోరు

### ముక్కోణపు వన్డే సిరీస్ .. ఉ.10 గంటల నుంచి



కొలంబో: భారత మహిళల క్రికెట్ జట్టు మరో పోరుకు సిద్ధమైంది. నేటి నుంచే శ్రీలంక వేదికగా ముక్కోణపు వన్డే సిరీస్ జరగనుంది. ఆదివారం తొలి మ్యాచ్‌లో లంకతో భారత్ తలపడనుంది. ఈ ఫార్మాట్లో ఆడిన గత ఆరు మ్యాచ్‌ల్లోనూ నెగ్గిన హర్మన్‌ప్రీత్ బృందం.. లంకపై ఆ జోరు కొనసాగిస్తుందా అనేది చూడాలి. బ్యాటింగ్‌లో బలంగానే ఉన్నా.. బౌలింగే టీమ్ఇండియాను కలవరపెడుతోంది. ముఖ్యంగా పేస్ విభాగం బలహీనంగా ఉంది. ప్రధాన పేసర్లు రేణుక సింగ్, తితాస్ సాధు, పూజ వస్త్రాకర్ గాయాలతో తప్పుకోవడంతో అరుంధతిరెడ్డిపై భారం పడనుంది. యువ పేసర్ కాష్వీ గౌతమ్‌కు ఈ సిరీస్ మంచి అవకాశం. డబ్ల్యూపీఎల్‌లో 11 వికెట్లు పడగొట్టిన కాష్వీ.. గుజరాత్ జెయింట్స్ విజయాల్లో ప్రధానపాత్ర పోషించింది. లంక పిచ్‌లు స్పిన్‌కు అనుకూలం కావడంతో దీప్తిశర్మ, స్నేహ్ రాణాలపై జట్టు ఎక్కువగా ఆధారపడనుంది. తెలుగమ్మాయి, లెఫ్ట్‌ఆర్మ్ స్పిన్నర్ శ్రీచరణి కూడా కీలకమే. ఈ ఏడాది స్వదేశంలోనే వన్డే ప్రపంచకప్ ఉండడంతో జట్టు కూర్పుపై ఒక అంచనాకు రావడానికి ముక్కోణపు సిరీస్ ఉపయోగపడనుంది.



## నొవాక్.. తొలి రౌండ్లోనే

మాడ్రిడ్: ఫ్రెంచ్ ఓపెన్ సన్నాహకాల్లో ఉన్న సెర్బియా స్టార్ నొవాక్ జకోవిచ్‌కు షాక్. మాడ్రిడ్ ఓపెన్లో అతడు తొలి రౌండ్లోనే ఇంటిముఖం పట్టాడు. శనివారం పురుషుల సింగిల్స్‌లో నొవాక్ 3-6, 4-6తో వరుస సెట్లలో మాటొ ఆర్నాల్డి (ఇటలీ) చేతిలో కంగుతిన్నాడు. కెరీర్‌లో వందో ఏటీపీ టైటిల్‌పై కన్నేసిన నొవాక్.. 32 అనవసర తప్పిదాలు చేసి మ్యాచ్‌ను చేజార్చుకున్నాడు. ఆర్నాల్డీతో ఆడడం అతడికి ఇదే తొలిసారి. ఈ సీజన్లో నొవాక్‌కు ఇది వరుసగా మూడో పరాజయం. మాడ్రిడ్ ఓపెన్‌కు ముందు మియామి ఫైనల్, మాంటె కార్లో మాస్టర్స్‌లో ప్రిక్వార్టర్స్‌లో ఓడాడు. మే 25న ఫ్రెంచ్ ఓపెన్ ఆరంభం కానుంది.



## వెంకటేశ్ అయ్యర్ ఆటతీరుకు ప్రైస్ ట్యాగ్ ఒత్తిడే కారణం: ఆర్పీ సింగ్

ఐపీఎల్ 2025 సీజన్‌లో కోల్‌కతా నైట్‌రైడర్స్ ఆటగాడు వెంకటేశ్ అయ్యర్ 8 మ్యాచుల్లో కేవలం 135 పరుగులు మాత్రమే చేశాడు. మెగా వేలంలో కోల్‌కతా అతన్ని రూ.23.75 కోట్లు వెచ్చించి మరీ సొంతం చేసుకుంది. కానీ, అతడి ప్రదర్శన మాత్రం పేలవంగా ఉండటం గమనార్హం. సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై చేసిన 60 పరుగులే ఈ సీజన్‌లో అత్యధిక స్కోరు. వెంకటేశ్ అయ్యర్ ఆటతీరుపై మాజీ క్రికెటర్ ఆర్పీసింగ్ కీలక వ్యాఖ్యలు చేశాడు.

"మెగా వేలంలో భారీ మొత్తం సొంతం చేసుకున్న క్రికెటర్ సరిగ్గా ఆడకపోతే ఏ జట్టుకైనా నష్టమే. కెప్టెన్ అవ్వాల్సిన ఆటగాడు. ఇప్పుడు పరుగులు చేయడానికీ ఇబ్బందిపడుతున్నాడు. భారీ ప్రైస్ ట్యాగ్ కూడా తప్పకుండా ప్రభావం పడే ఉంటుంది. మెగా వేలం సమయంలోనే అతడి విషయంలో కేకేఆర్ కాస్త ఎక్కువగా జడ్జ్ చేసినట్లుంది. గతేడాది జట్టును గెలిపించిన కెప్టెన్‌ను పక్కన పెట్టేసింది. ఇప్పుడు పంజాబ్ జట్టును అద్భుతంగా ముందుకునడిపిస్తున్నాడు. ఇకనైనా వెంకటేశ్ అయ్యర్ విషయంలో ఏదొక చర్యలు తీసుకోవాలి. ఇప్పటికే చాలా మ్యాచుల్లో ఆడే అవకాశం ఇచ్చారు. అలాగని తప్పిస్తే సమస్య పరిష్కారం కాదు. ప్లేయర్ కూడా ఫామ్ అందుకోవడానికి ప్రయత్నించాలి. వెంకటేశ్‌ను ఓపెనర్‌గా పంపించాలనే సూచన మంచి ఐడియానే. ఒక విదేశీ ప్లేయర్ తగ్గించి అయ్యర్‌ను ఓపెనర్‌గా పంపించొచ్చు. సునీల్ నరైన్ తప్పకుండా తుది జట్టులో ఉండాల్సిందే. నరైన్‌తో కలిసి వెంకటేశ్ ఓపెనింగ్ చేస్తే బాగుంటుంది" అని ఆర్పీ వెల్లడించాడు.



## పాక్ గగనతలం మూసివేత.. విమానయాన సంస్థలకు డీజీసీఏ అడ్వైజరీ

జమ్మూకశ్మీర్‌లోని పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో భారత్– పాక్ మధ్య ద్వైపాక్షిక ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఈక్రమంలో భారత్‌కు చెందిన విమానాలకు తమ గగనతలాన్ని మూసివేస్తున్నట్లు ఇటీవల పాకిస్థాన్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈనేపథ్యంలో డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ విమానయాన సంస్థలకు పలు సూచనలు జారీ చేసింది.

పాక్ గగనతలం మూసివేత కారణంగా ఎయిర్‌లైన్ కార్యకలాపాలు ప్రభావితమయ్యాయని డీజీసీఏ పేర్కొంది. అంతర్జాతీయ విమానాల రాకపోకలకు ప్రయాణ సమయం పెరగనున్నట్లు తెలిపింది. ఈక్రమంలోనే విమానయాన సంస్థలకు పలు అడ్వైజరీలు జారీ చేసింది. విమానాల ల్యాండింగ్, టేకాఫ్‌లకు సంబంధించిన కచ్చితమైన సమాచారాన్ని ప్రయాణికులకు అందించాలని సూచించింది. అంతేకాక.. విమానాల్లో ప్రయాణికులకు భోజనం, అత్యవసర పరిస్థితుల్లో వైద్య సదుపాయం, కస్టమర్‌కేర్ సర్వీసులతో సహా ఇతర సదుపాయాలను అందుబాటులో ఉంచాలని పేర్కొంది.

పహల్గాంలో ఏప్రిల్ 22న పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన పాశవిక దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో భారత్, పాక్‌ల మధ్య విభేదాలు భగ్గుమన్నాయి. పాక్‌తో దౌత్య సంబంధాలకు సంబంధించి భారత్ కీలక నిర్ణయాలు తీసుకుంది. సింధూ జలాల ఒప్పందం అమలును నిలిపివేయడంతో పాటు పాక్ పౌరులు తక్షణమే భారత్ విడిచివెళ్లాలని ఆదేశించింది. ఈ చర్యలతో దాయాది దేశం అక్కసు వెళ్లగక్కుతూ.. సిమ్లా ఒప్పందంతోపాటు మిగిలిన ద్వైపాక్షిక ఒప్పందాలను పక్కనబెడుతున్నట్లు ప్రకటించింది. తమ గగనతలంలో భారత్‌కు చెందిన విమానాలకు అనుమతిని నిలిపేస్తున్నట్లు వెల్లడించింది.

## అమెజాన్ గ్రేట్ సమ్మర్ సేల్.. శాంసంగ్ ఫోన్స్‌పై డిస్కౌంట్




ప్రముఖ ఇ–కామర్స్ దిగ్గజం అమెజాన్ 'గ్రేట్ సమ్మర్ సేల్'ను ప్రకటించింది. మే 1 నుంచి ఈ సేల్ ప్రారంభం కానుంది. అమెజాన్ ప్రైమ్ సభ్యులకు 12 గంటల ముందునుంచే సేల్ అందుబాటులోకి రానుంది. అంటే మే 1వ తేదీ అర్ధరాత్రి నుంచే ప్రైమ్ యూజర్లు ఆఫర్లు పొందొచ్చు. మిగిలిన యూజర్లు ఒకటో తేదీ మధ్యాహ్నం 12 గంటల నుంచి ఈ సేల్‌లో పాల్గొనొచ్చు. సేల్‌లో భాగంగా హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ కస్టమర్లు 10 శాతం డిస్కౌంట్ పొందొచ్చు. క్రెడిట్ కార్డు, ఈఎంఐ లావాదేవీలపై డిస్కౌంట్ లభిస్తుంది. అమెజాన్–ఐసీఐసీఐ బ్యాంక్ క్రెడిట్ కార్డుదారులకు 5 శాతం వరకు క్యాష్‌బ్యాక్, ఎక్స్ఛేంజ్ ఆఫర్స్, నో–కాస్ట్ ఈఎంఐ వంటివి ఉండనున్నాయి.

ముఖ్యంగా ఈ సేల్‌లో శాంసంగ్ ఫోన్లను అమెజాన్ తన మైక్రోసైట్‌లో హైలైట్ చేస్తోంది. శాంసంగ్ గెలాక్సీ ఎస్24 అల్ట్రా, గెలాక్సీ ఏ55 5జీ, గెలాక్సీ ఎం35 5జీ ఫోన్లను డిస్కౌంట్‌లో అందిస్తామని ప్రకటించింది. అయితే వాటి ధరలను మాత్రం వెల్లడించలేదు. వీటితో పాటు షావోమి, ఒప్పో, వివో ఫోన్లు సైతం తక్కువ ధరకే అందించనున్నారు. ఐఫోన్ 15, వన్‌ప్లస్ 13ఆర్, వన్‌ప్లస్ నార్డ్ 4, ఐకూ నియో 10ఆర్ వంటి ఫోన్లపై ఆఫర్లు లభించనున్నాయి. వీటితో పాటు ల్యాప్‌టాప్‌లు, స్మార్ట్‌టీవీలు, ఎయిర్ కండీషన్లపైనా ఆఫర్లు ఉండబోతున్నాయి. సేల్ ప్రారంభం కాబోయే కొన్ని గంటల ముందు మరిన్ని ఆఫర్లు వివరాలు వెల్లడి కానున్నాయి.

## దేశీయ విమాన ప్రయాణికుల్లో 8.79% వృద్ధి

**మార్చిలో 1.45 కోట్ల మందికి సేవలు: డీజీసీఏ**



దిల్లీ: భారతీయ విమానయాన సంస్థలు ఈ ఏడాది మార్చిలో 1.45 కోట్ల మందిని తమ గమ్య స్థానాలకు చేర్చాయి. గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే ఇది 8.79 శాతం అధికమని శనివారం విడుదలైన అధికారిక గణాంకాలు పేర్కొన్నాయి. గత ఏడాది మార్చిలో విమానయాన సంస్థలు మొత్తం 1.33 కోట్ల మందికి సేవలను అందించాయి. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) దేశీయ ప్రయాణికులకు సంబంధించి తన నెలవారీ నివేదికలో ఈ వివరాలు తెలిపింది. దీని ప్రకారం ఈ ఏడాది మార్చిలో..

ఇండిగో 93.1 లక్షల మంది ప్రయాణికులకు సేవలను అందించింది. 64 శాతం మార్కెట్ వాటాను సాధించింది.

ఎయిర్ ఇండియా గ్రూపు (ఎయిర్ ఇండియా, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్) 38.8 లక్షల మంది ప్రయాణికులను చేరవేసింది. దీని మార్కెట్ వాటా 26.7 శాతంగా ఉంది.

ఇతర రెండు విమానయాన సంస్థలు ఆకాశ ఎయిర్ 7.2 లక్షలు (5% మార్కెట్ వాటా), స్పైస్‌జెట్ 4.8 లక్షల (3.3 శాతం మార్కెట్ వాటా) మంది ప్రయాణికులను తమ గమ్యస్థానాలకు చేర్చాయి.

**కచ్చితమైన వేళల పాటింపులో ఇండిగో టాప్**

కచ్చితమైన వేళలను (ఓటీపీ) పాటించడంలో ఇండిగో 88.1 శాతంతో తొలి స్థానం సాధించింది. ఆకాశ ఎయిర్ 86.9 శాతంతో రెండో స్థానంలో నిలిచింది.

# ఆర్ఐఎల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా అనంత్



దిల్లీ: ముకేశ్ అంబానీ చిన్న కుమారుడు అనంత్ అంబానీని రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్(ఆర్ఐఎల్) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా నియమించారు. మే 1 నుంచి అయిదేళ్ల పాటు ఆయన ఈ పదవిలో ఉంటారని కంపెనీ తెలిపింది. వారసత్వ ప్రణాళికలో భాగంగా 2023 ఆగస్టులో ముకేశ్ అంబానీ తన ముగ్గురు పిల్లలు ఈశా, ఆకాశ్, అనంత్‌లను ఆర్ఐఎల్ బోర్డులో నాన్–ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లుగా చేర్చుకున్నారు. ముకేశ్ పెద్ద కుమారుడు ఆకాశ్ 2022 జూన్ నుంచి టెలికాం అనుబంధ సంస్థ జియో ఇన్ఫోకామ్ ఛైర్మన్‌గా ఉన్నారు. ఈశా రిటైల్, ఇ–కామర్స్, లగ్జరీ వ్యాపారాలను చూస్తున్నారు. అనంత్ కొత్త ఇంధన వ్యాపారాలను చూసుకుంటున్నారు. టెలికాం, రిలయన్స్ డిజిటల్ ప్రోపర్టీస్‌ను నిర్వహిస్తున్న జియో ప్లాట్‌ఫామ్స్, రిలయన్స్ రిటెయిల్ బోర్డుల్లో ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఈ నెల 25న జరిగిన ఆర్ఐఎల్ డైరెక్టర్ల బోర్డు సమావేశంలో మానవ వనరులు, నామినేషన్–రెమ్యునరేషన్ కమిటీ సిఫారసు మేరకు అనంత్ అంబానీని నాన్–ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నుంచి పూర్తి కాల డైరెక్టర్‌గా తీసుకుని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా 2025 మే 1 నుంచి అమల్లోకి వచ్చేలా నియమించినట్లు స్టాక్ ఎక్స్ఛేంజీలకు కంపెనీ సమాచారమిచ్చింది.

అనంత్ అంబానీ బ్రౌన్ విశ్వవిద్యాలయం నుంచి గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. రిలయన్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా నియామకం అయిన ముకేశ్ వారసుల్లో ఈయనే తొలి వ్యక్తి. 2022 ఆగస్టులో రిలయన్స్ ఎనర్జీ వర్టికల్ నాయకుడిగా అనంత్‌ను నియమించారు. 2020 మార్చి నుంచి జియో ప్లాట్‌ఫామ్స్ బోర్డులో ఉన్నారు. 2022 మే నుంచి రిలయన్స్ రిటెయిల్ వెంచర్స్ బోర్డులో ఉన్నారు. 2021 జూన్ నుంచి రిలయన్స్ న్యూ ఎనర్జీ, రిలయన్స్ న్యూ సోలార్ ఎనర్జీ బోర్డుల్లోనూ ఉన్నారు. 2022 సెప్టెంబరు నుంచి రిలయన్స్ ఫౌండేషన్ బోర్డులో కొనసాగుతున్నారు.



## అరబిందో రొమ్ము కేన్సర్ మందుకు త్వరలో ఐరోపాలో తుది అనుమతి

హైదరాబాద్: అరబిందో ఫార్మాకు పూర్తి అనుబంధ సంస్థ అయిన క్యూరాటెక్ బయోలాజిక్స్, ఐరోపాలో ఒక రొమ్ము కేన్సర్ ఔషధానికి 'మార్కెటింగ్ ఆథరైజేషన్' సంపాదించనుంది. డజుబ్లిస్ (150 ఎంజీ పౌడర్) అనే ఈ మందు ట్రస్టుజుమ్యాబ్ బయోసిమిలర్ కావటం గమనార్హం. దీన్ని హెర్2– పాజిటివ్ మెటాస్టాటిక్ రొమ్ము కేన్సర్ బాధితుల్లో చికిత్స కోసం వినియోగిస్తారు. ఈ మందును విక్రయించటానికి 'మార్కెటింగ్ ఆథరైజేషన్' కోరుతూ క్యూరాటెక్ బయోలాజిక్స్ దాఖలు చేసిన దరఖాస్తుకు ఐరోపా ఔషధ నియంత్రణ సంస్థ (ఈఎంఏ)కు చెందిన కమిటీ ఆఫ్ మెడిసినల్ ప్రోడక్ట్స్ ఫర్ హ్యూమన్ యూజ్ (సీహెచ్ఎంపీ) సానుకూలత వ్యక్తం చేసింది. ఈ సిఫారసు ప్రకారం ఈ ఏడాది జులై నెలలో ఈఎంఏ నుంచి తుది అనుమతి లభిస్తుందని అరబిందో ఫార్మా అంచనా వేస్తోంది. అనంతరం ఐరోపా సమాఖ్య(ఈయూ) సభ్య దేశాల్లో ఈ మందును విడుదల చేయటానికి అరబిందో ఫార్మా సన్నద్ధం అవుతుంది. ఐరోపా దేశాల్లో ఇది ఈ కంపెనీకి నాలుగో బయోసిమిలర్ ఔషధం అవుతుంది. గత ఏడాది నవంబరులో బెవాకోల్వా (బెవాసిజుమ్యాబ్ బయోసిమిలర్) మందుకు అనుమతి సంపాదించిన విషయం విదితమే. కేన్సర్ వ్యాధి చికిత్సలో బయోసిమిలర్ ఔషధాల పాత్ర ఎంతో కీలకంగా మారినట్లు, అందువల్ల ఈ విభాగంలో కొత్త ఔషధాలను విడుదల చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు అరబిందో ఫార్మా వివరించింది. ఆంకాలజీ, ఇమ్యునాలజీ చికిత్స విభాగంలో 2030 నాటికి తక్కువ ధరలో, అత్యంత నాణ్యమైన 10 బయోసిమిలర్ ఔషధాలను విడుదల చేయాలనేది తమ లక్ష్యమని అరబిందో ఫార్మా ఎండీ నిత్యానంద రెడ్డి పేర్కొన్నారు.



## ప్రోత్సాహకాలు పొందాలంటే డిజైన్ బృందాలు ఏర్పాటు చేయాలి

**ఎలక్ట్రానిక్స్ విడిభాగాల తయారీదార్లకు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ సూచన**

దిల్లీ: ప్రభుత్వ ప్రోత్సాహక పథకాన్ని పొందాలంటే ఎలక్ట్రానిక్స్ విడిభాగాల తయారీదార్లు డిజైన్ బృందాలను ఏర్పాటు చేసి, వారి పనిలో సిక్స్ సిగ్మా స్థాయిని సాధించాల్సి ఉంటుందని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ శనివారం వెల్లడించారు. ఎలక్ట్రానిక్స్, ఐటీ మంత్రిత్వ శాఖ దీన్ని అధికారిక ప్రమాణంగా చేయదని, ఎలక్ట్రానిక్స్ కాంపోనెంట్స్ మ్యానుఫ్యాక్చరింగ్ స్కీమ్ (ఈసీఎంఎస్) కోసం దరఖాస్తులను ఆమోదించే ముందు ఈ అంశాలను పరిశీలిస్తుందని మంత్రి తెలిపారు. వివిధ పద్ధతులు, టూల్స్ వినియోగించడం ద్వారా నాణ్యత సామర్థ్యాన్ని పెంచడం, లోపాలను తగ్గించడం సిక్స్ సిగ్మా లక్ష్యమని పేర్కొన్నారు. ఈ పథకంలో చేరాలనుకునే ప్రతి ఒక్కరూ ఒక డిజైన్ బృందాన్ని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అధికారిక ఆమోదం కోసం దీన్ని ప్రమాణంగా చేర్చకపోయినా, అనధికారిక ఆమోదం కోసం దీన్ని పరిగణనలోకి తీసుకుంటామని వెల్లడించారు. ఈసీఎంఎస్ మార్గదర్శకాలపై ఒక పోర్టల్‌ను ప్రారంభించిన సందర్భంగా ఆయన ఎలక్ట్రానిక్స్ విడిభాగాల తయారీదార్లతో మాట్లాడారు. కొన్ని కంపెనీలు 5,000 మంది ఇంజినీర్లతో డిజైన్ బృందాలను ఏర్పాటు చేశాయని తెలిపారు. ఒకవేళ ఎవరికైనా డిజైన్ బృందం లేకపోతే, అన్ని పారామితులను పూర్తి చేసినా వారిని ప్రోత్సాహక పథకానికి ఎంపిక చేయమని తేల్చిచెప్పారు. కచ్చితంగా డిజైన్ బృందాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

# భారత్‌లో పని చేసే జనాభా కంటే వేగంగా ఉద్యోగాల పెరుగుదల: ప్రపంచ బ్యాంకు




భారత్‌లో ఉద్యోగాల పెరుగుదలకు సంబంధించి ప్రపంచ బ్యాంకు నివేదిక విడుదల చేసింది. భారత్‌లో ఉద్యోగాల పెరుగుదలలో సానుకూల పవనాలు వీస్తున్నట్లు అందులో పేర్కొంది. 2021–22 నుంచి దేశంలోని కార్మిక మార్కెట్ డైనమిక్స్‌లో గణనీయమైన మార్పు చోటుచేసుకుందని తెలిపింది. ఇందులోభాగంగా నాటి నుంచి పని చేసే జనాభా కంటే వేగంగా ఉద్యోగాల సృష్టి జరుగుతోందని వెల్లడించింది. అంతేకాకుండా శ్రామిక శక్తిలో మహిళల భాగస్వామ్యం వృద్ధి చెందుతున్నట్లు నివేదించింది.

గత మూడేళ్లుగా దేశంలో పనిచేసే జనాభా కంటే ఉపాధి వృద్ధి స్థిరంగా ఉందని.. పట్టణాలలో నిరుద్యోగ స్థాయిలు తగ్గుతున్నాయని నివేదిక వెల్లడించింది. 2017–18 ఆర్థిక సంవత్సరం తర్వాత పట్టణ నిరుద్యోగం తగ్గుతూ వచ్చి 2021–22 నాటికి అత్యల్పంగా 6.6 శాతానికి పడిపోయిందని ప్రపంచ బ్యాంకు పేర్కొంది. కరోనా మహమ్మారి తర్వాత దేశంలో ఉపాధి అవకాశాలు మళ్లీ మెరుగుపడ్డాయనడానికి ఇదే సంకేతమని నిపుణులు పేర్కొంటున్నారు.

ఉపాధి రంగంలో గమనించదగ్గ మార్పుల్లో ఉద్యోగాల కోసం గ్రామీణప్రాంతాల ప్రజలు అధికంగా పట్టణ ప్రాంతాలకు వలసలు రావడం పెరిగినట్లు నివేదిక పేర్కొంది. 2018–19 తర్వాత మొదటిసారిగా.. ఉపాధి కోసం గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణ ప్రాంతాలకు పురుషుల వలసలు గణనీయంగా పెరిగాయని తెలిపింది. అయితే గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు అధికంగా శ్రామిక శక్తిలోకి, ముఖ్యంగా వ్యవసాయ వృత్తిలోకి ప్రవేశిస్తున్నట్లు వివరించింది. మహిళా ఉద్యోగ రేటు పెరుగుతున్నప్పటికీ వేతనాల్లో లింగ అసమానతలు అలాగే ఉన్నాయని పేర్కొంది.

ఉద్యోగాలు పెరుగుతున్నప్పటికీ దేశంలో నిరుద్యోగ యువత శాతం పెరుగుతుండడంపై ప్రపంచ బ్యాంకు ఆందోళన వ్యక్తంచేసింది. భారత్‌లో నిరుద్యోగ యువత 13.3 శాతం ఉందని తెలిపింది. ఉన్నత విద్యను పూర్తిచేసిన వారిలో 29 శాతం మంది ఇప్పటికీ ఉద్యోగ అన్వేషకులుగానే ఉన్నారని పేర్కొంది. 2022–23 నాటికి భారత్‌లో పేదరికాన్ని తగ్గించడంలో కొంత పురోగతి సాధించినప్పటికీ, అత్యధిక జనాభా కలిగిన ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, బిహార్, పశ్చిమబెంగాల్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలు ఇప్పటికీ దేశంలోని అత్యంత పేద రాష్ట్రాలుగా ఉన్నాయని ఆందోళన వ్యక్తంచేసింది. ఉపాధిని మరింత మెరుగుపరచడానికి స్థిరమైన ఆర్థిక సంస్కరణలు, పెట్టుబడుల పెరుగుదల అవసరమని విశ్లేషకులు సూచిస్తున్నారు.


ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం




# కొందరితో బంధానికి నిర్వచనం ఉండదు

సమంతతో సినిమా చేస్తానన్న సుధా కొంగరకొందరితో బంధం బలంగా ఉంటుందని..దానికి నిర్వచనం ఇవ్వలేమని ప్రముఖ నటి సమంత అన్నారు.

ఒక్క అంశం ఆధారంగా కెరీర్‌ను నిర్ణయించలేమని సమంత అన్నారు. తాజాగా కోలీవుడ్‌లో నిర్వహించిన గోల్డెన్ క్వీన్ పురస్కారాల్లో సమంత గోల్డెన్ క్వీన్‌గా అవార్డు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన కెరీర్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అలాగే దర్శకుడు, నటుడు రాహుల్ రవీంద్రన్‌తో తన అనుబంధాన్ని పంచుకున్నారు. నాకు ఆరోగ్యం బాగాలేనప్పుడు రాహుల్ నావెంటే ఉన్నాడు. ఉదయం నుంచి సాయంత్రం వరకూ నాతోనే ఉంటూ జాగ్రత్తగా చూసుకున్నాడు. మా అనుబంధానికి పేరు పెట్టలేను. నా స్నేహితుడు, సోదరుడు, కుటుంబ సభ్యుడు, రక్తసంబంధీకుడా అని చెప్పలేనని అన్నారు. అభిమానుల గురించి మాట్లాడుతూ.. ఇంతమంది అభిమానులను సొంతం చేసుకోవడం నా అదృష్టం. లక్‌తో పాటు- నేను పడిన కష్టమే ఈరోజు ఇంతమంది అభిమానానికి కారణం. దేవుడిచ్చిన వరంగా భావిస్తాను. మనం తీసుకునే ఒక్క నిర్ణయాన్ని దృష్టిలో ఉంచుకొని కెరీర్ ఎలా ఉంటు-ందో చెప్పలేం. ఒకవేళ ఎవరైనా అలా డిసైడ్ చేస్తే అది అబద్ధమే అవుతుంది. తెలిసి, తెలియక తీసుకున్న ఎన్నో నిర్ణయాలు కెరీర్‌పై ప్రభావం చూపుతాయని సమంత తెలిపారు. ఈ కార్యక్రమంలో దర్శకురాలు సుధ కొంగర మాట్లాడుతూ సమంతపై ప్రశంసల వర్షం కురిపించారు.సమంతకు నేను అభిమానిని. 5 సంవత్సరాలుగా ఆమెను దగ్గర నుంచి చూస్తున్నాను. ఆమె బాధపడినప్పుడు నాకు కన్నీళ్లు వచ్చేవి. సమంతను చూసి ఎంతోమంది అమ్మాయిలు ధైర్యం తెచ్చుకోవాలి. ఆమెతో సినిమా తీయాలని రెండుసార్లు ప్రయత్నించాను. కానీ, కుదరలేదు. ఎప్పటికైనా సమంతతో కచ్చితంగా సినిమా తీస్తాను. ఆమె నటించిన 'ఊ అంటావా..' పాట నాకు చాలా ఇష్టం' అని చెప్పారు. ఈ మాటలకు సమంత స్పందిస్తూ.. తనకు యాక్షన్ ఫిల్మ్ చేయాలనుందని చెప్పారు. కచ్చితంగా యాక్షన్ ఫిల్మ్ చేద్దామని సుధ అన్నారు.



# సూర్యతో మరోమారు జతకట్టబోతున్న కీర్తి

కీర్తి సురేష్..పేరు చెబితే మహానటి సినిమానే గుర్తుకు వస్తుంది. మూవీలో సావిత్రిగా నటించి అందరి మన్ననలు అందుకుంది. ఇక కీర్తి సురేష్ టాలీవుడ్ టాప్ హీరోల సరసన కూడా నటించి మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకుంది. కీర్తి సురేష్ టాలీవుడ్ టాప్ హీరోల సరసన కూడా నటించి మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకుంది. అప్పట్లో కీర్తి సురేష్‌ని వరుస హిట్స్ పలకరించిన ఇప్పుడు మాత్రం హిట్ దొరకడం కష్టంగా మారింది. గత కొంత కాలంగా టాలీవుడ్‌లో కూడా అవకాశాలు దక్కించుకోలేకపోతుంది. టాలీవుడ్ సినిమాలకు దూరంగా ఉంటు-న్న ఈ ముద్దుగుమ్మ.. కోలీవుడ్, బాలీవుడ్ లో మాత్రం పలు సినిమాల్లో నటిస్తూ బిజీ బిజీగా గడుపుతుంది. మొదట్లో పద్ధతిగా ఉన్న కీర్తి సురేష్ ఇటీవల గ్లామర్ డోస్ కూడా పెంచింది. పెళ్లయిన తర్వాత అమ్మడు గ్లామర్ షోలకు దూరంగా ఉంటుందని అంతా అనుకున్నారు దీనికి భిన్నంగా ముందుకంటే మరింతగా గ్లామర్ షోలు చేస్తూ రెచ్చిపోతుంది. గత సంవత్సరం అట్లీ- నిర్మాణంలో విడుదలైన బేబీ జాన్ చిత్రం ద్వారా హిందీలోకి అడుగుపెట్టింది కీర్తి సురేష్. ఆ చిత్రంతో కీర్తి బాలీవుడ్‌లో సత్తా చాటాలని అనుకుంది. కాని మూవీ పరాజయం చెందడంతో తిరిగి దక్షిణాది సినిమాలపై దృష్టి పెట్టాలని నిర్ణయించుకుందిట. రీసెంట్ గా కీర్తి సురేష్ మరో జాక్‌పాట్ కొట్టినట్టు తెలుస్తోంది సార్, లక్కీ బాస్కర్ వంటి విజయవంతమైన చిత్రాలను తెరకెక్కించిన దర్శకుడు వెంకీ అట్లూరి దర్శకత్వంలో రూపొందనున్న చిత్రంలో కీర్తి సురేష్ హీరోయిన్ గా నటించనున్నారట. సూర్యా 46వ సినిమాగా ఈ చిత్రం రూపొందుతుండగా, ప్రస్తుతం ఈసినిమాకు సబంధించిన ప్రీ ప్రొడక్షన్ వర్క్ నడుస్తోంది. 7 ఏళ్ల క్రితం సూర్య, కీర్తి సురేష్ కాంబినేషన్ లో గతంలో ఒక సినిమా వచ్చింది. విగ్నేష్ శివన్ దర్శకత్వంలో వచ్చిన ఓ సినిమాలో వీరిద్దరు జంటగా నటించారు. కాని ఆ సినిమా డిజాస్టర్ అయ్యింది. ఈ సినిమా వచ్చిన దాదాపు 7 సంవత్సరాల విరామం తర్వాత మళ్ళీ సూర్యతో కలిసి నటిస్తుంది. మరి ఈ చిత్రంతో అయిన అమ్మడి ఫేట్ మారుతుందా చూడాలి.




# మరోమారు రజనీ సార్‌తో ఫహాద్ స్క్రీన్ షేర్

మలయాళ నటుడే అయినా సౌత్‌లో సూపర్బ్ పాపులారిటీ తెచ్చుకున్నాడు ఫహాద్ ఫాజిల్. 'పార్టీ లేదా పుష్పా' అనే డైలాగ్‌తో తెలుగులో తన ఇమేజ్‌ను మరింత పెంచుకున్నాడు. అలాగే పలువురు స్టార్ హీరోల చిత్రాల్లో నటించి తనదైన యాక్టింగ్‌తో మెస్మరైజ్ చేసిన ఫహాద్.. ఓ క్రేజీ కాంబోను రిపీట్ చేయబోతున్నాడట. ఇప్పటికే సూపర్ స్టార్ రజినీకాంత్ 'వేట్టయాన్'లో కీలక పాత్ర పోషించిన ఫహాద్.. మరోసారి రజినీతో స్క్రీన్ షేర్ చేసుకోబోతున్నట్టు- తెలుస్తోంది. నెల్సన్ దిలీప్ కుమార్ రూపొందిస్తున్న 'జైలర్ 2'లో ఓ ఇంపార్టెంట్ రోల్ కోసం ఫహాద్‌ను సంప్రదించగా, తను గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడనే టాక్ కోలీవుడ్‌లో వినిపిస్తోంది. త్వరలోనే ఈ క్రేజీ కాంబోపై అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. 'వేట్టయాన్'లో వీరిద్దరి మధ్య వచ్చే సన్నివేశాలు సినిమాకు హైలైట్‌గా నిలవగా, 'జైలర్ 2' చిత్రంపైనా అంచనాలు ఏర్పడ్డాయి. అలాగే 'జైలర్'లో అతిథి పాత్రలు పోషించిన మోహన్ లాల్, శివ రాజ్‌కుమార్‌లు ఇందులోనూ కొనసాగుతారా లేదా అనేది తెలియాల్సి ఉంది. సన్ పిక్చర్స్ సంస్థ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది.

# సారంగపాణి జాతకం బాగుంది !

యువ కథానాయకుడు ప్రియదర్శి వరుస సినిమాలతో మంచి ఫామ్‌లో ఉన్నారు. సున్నితమైన కథలు, స్వచ్ఛమైన హాస్యానికి పెట్టింది పేరు దర్శకుడు మోహనకృష్ణ ఇంద్రగంటి. ఈ ఇద్దరి కాంబినేషన్‌లో వచ్చిన కామెడీ ఎంటర్‌టైనర్ 'సారంగపాణి జాతకం'. కుటుబం మొత్తాన్ని థియేటర్‌కి కదిలించేంతగా నవ్వులు ఇందులో పండాయని అంటున్నారు. సారంగపాణి (ప్రియదర్శి) హ్యుందాయ్ కార్ల కంపెనీలో ఓ సేల్స్‌మేన్. రెండేళ్లుగా బెస్ట్ సేల్స్‌మెన్‌గా కొనసాగుతుంటాడు. అదే కంపెనీలో మేనేజర్‌గా పనిచేస్తుంటుంది మైథిలీ (రూప కొడువాయూర్). ఆమె ప్రేమలో ఉన్న సారంగకి చిన్నప్పటి నుంచీ జాతకాలపై నమ్మకం. ఆ రోజు కూడా అద్భుతమైన రోజు అని తెలిశాకే మైథిలీకి తన ప్రేమ విషయం చెప్పాలని ఆఫీస్‌కి బయల్దేరతాడు. మైథిలీయేమో నమ్మకాల్ని పట్టించుకోని ఆధునిక భావాలున్న ఓ యువతి. సారంగ తాను ప్రేమిస్తున్న సంగతిని చెప్పేలోపే మైథిలీ తన మనసులో మాటని చెబుతుంది. దాంతో ఆ ఇద్దరి ప్రేమకథ సుఖాంతమవుతుంది. ఇద్దరికీ వివాహం కూడా నిశ్చయమవుతుంది. ఇంతలో ఓ రోజు పబ్‌లో హస్త సాముద్రికుడైన జిగేశ్వరానంద (అవసరాల




శ్రీనివాస్)ని కలుస్తాడు సారంగ. చేయి చూసి భవిష్యత్తులో ఓ మర్డర్ చేస్తావని చెబుతాడు. అసలే జాతకాల్ని అతిగా నమ్మే సారంగ... మర్డర్ భయంతో తన పెళ్లిని వాయిదా వేసుకుంటాడు. జాతకంలో ఎలాగూ ఓ మర్డర్ చేస్తానని ఉంది కాబట్టి... పెళ్లికి ముందే ఆ పనిని పూర్తి చేస్తే తర్వాత తన వైవాహిక జీవితానికి ఏ సమస్యలు రావు కదాని ఓ నిర్ణయానికొస్తాడు. తన చిన్ననాటి మిత్రుడు, తనతోపాటే పనిచేసే చందు (వెన్నెల కిశోర్)తో కలిసి మర్డర్‌కి వ్యూహం పన్నుతారు. వీళ్లు హత్య చేయాలనుకున్న అహోబిల రావు (తనికెళ్ళ భరణి) ఎవరు? అతన్ని హత్య చేశారా లేదా? తదితర విషయాలు సినిమా కథలో భాగంగా వచ్చేవి. కథతో నవ్వించే సినిమాలు తెలుగులో వచ్చి చాలా కాలమైంది. కామెడీ అంటే లాజిక్ లేని సన్నివేశాలు, ద్వంద్వార్థాలతో కూడిన సంభాషణలేనేమో.. అలా కాకుండా ప్రేక్షకుల్ని నవ్వించడం కష్టమేమో అన్నట్టుగా ఈ మధ్య సినిమాలు వస్తున్నాయి. అందుకు భిన్నంగా కథ నుంచే స్వచ్ఛమైన వినోదం పుట్టించే ప్రయత్నం చేశారు. ఇందులోనూ క్రేజీగా వ్యవహరించే పాత్రలు, సిల్లీగా అనిపించే సన్నివేశాలు ఉన్నా అవన్నీ కథలో భాగంగానే వస్తుంటాయి. అతిగా నమ్మడంతో ఎన్ని అనర్థాలో చెప్పే ఈ కథకి దర్శకుడు మోహనకృష్ణ ఇంద్రగంటి మార్క్ రచన ప్రధానబలం. నేపథ్యం కొత్తదేమీ కాకపోయినా, కథ, కథనాలు ఊహకందినా సినిమాలో హాస్యంపాళ్లు మాత్రం ఎక్కడా తగ్గవు. శ్రీనివాస్ అవసరాల రాకతో సినిమా గమనం మారిపోతుంది. జాతకంలో ఉన్న మర్డర్‌ని పెళ్లికి ముందే చేయాలని ప్రియదర్శి, వెన్నెల కిశోర్ ఓ నిర్ణయానికి వచ్చే సన్నివేశాల నుంచి థియేటర్‌లో అసలు సిసలు సందడి మొదలవుతుంది. అక్కడి నుంచి వీళ్లు హత్య చేసేందుకు ఎంచుకునే వ్యక్తులు, అక్కడ వ్యూహాల్ని అమలు చేసేందుకు పడే పాట్లు-, ఆ సందర్భంలో పండే హాస్యం సినిమాకి హైలైట్.

# హిట్-3 పెద్దలకు మాత్రమే

నేచురల్ స్టార్ నాని హీరోగా నటించిన సినిమా హిట్ 3. విడుదలకు సిద్ధంగా ఉంది. యంగ్ డైరెక్టర్ శైలేష్ కొలను దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాలో నానిని ఇప్పటి వరకు చూడని కొత్త యాంగిల్‌లో చూడబోతున్నాం. ఆ మధ్య రిలీజ్ అయిన టీజర్ తో ఇటీవల రిలీజ్ అయిన ట్రైలర్ చుస్తే ఈసారి వైలెన్స్‌కే వణుకు పుట్టించేలా ఉన్నాడు నాని. దసరా, సరిపోదా శనివారం లాంటి మాస్ సినిమాలు చేసినప్పటికీ హిట్ 3తో ఊహించని ఊచకోతకు రెడీ అవుతున్నాడు నాని.



కాగా హిట్ 3 వరల్డ్ వైడ్ గా మే 1న రిలీజ్ కానుంది. రిలీజ్ కు వారం మాత్రమే గడువు ఉన్న నేపథ్యంలో ప్రమోషన్స్ లో స్పీడ్ పెంచారు మేకర్స్. సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న హిట్ 3 కు సెన్సార్ సభ్యులు ఎ సర్టిఫికెట్ అందించారు. సినిమాలో హింస, రక్తపాతం, వైలెన్స్ ఎక్కువగా ఉందని 'ఏ' సర్టిఫికెట్ జారీ చేసారు. 13 సంవత్సరాల కంటే తక్కవ వయసు ఉన్న వారికి అనుమతి లేదని చిన్న పిల్లలు ఈ సినిమాకు దూరంగా ఉండాలని సూచించింది. నాని స్వయంగా నటిస్తూ నిర్మిస్తున్న సినిమా కావడంతో ప్రమోషన్స్ ను భారీ ఎత్తున జెట్ స్పీడ్ లో చేస్తున్నాడు నాని. ఈ హిట్ సిరీస్ లోని తోలి రెండు బాగాలు హిట్ కావడంతో పాటు- నేచురల్ స్టార్ మోస్ట్ వాయిలెంట్ గా కనిపిస్తుండడం సినిమాకు గ్రాండ్ ఓపెనింగ్ తీసుకువచ్చే అవకాశం ఉంది. ఇప్పటికే ఈ సినిమాపై ఫ్యాన్స్ భారీ అంచనాలు పెట్టు-కున్నారు.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,